Reg. No. 1118. విడిపత్రిక రెండు అణాలు.

ఆంధ్రపత్రిక

మద్రాసు Founder : K. NAGESWARA RAO

Vol. 30. Andhra Patrika Madras, Monday, 27-9-43 No. 150

కీవునుజర్మన్లుఖాళీచేయుచున్నారా?

సోవియటుసేనలు నీపరునదిని దాటినవి

పోలాండు సరిహద్దులకు 80 మైళ్లలో రష్యాసేన

లండను, సెప్టెంబరు 26:—

నేడు రష్యనుసేన నీపరునదీతీరము వెంట ఉత్తరమునుండి దక్షిణము వరకు 250 మైళ్ల పొడుగున విస్తరించియున్నది. కొన్ని అనధికార ప్రకటనలనుబట్టి కీవునగరమును జర్మనులు ఖాళీచేసి వెళ్లిపోవుచున్నట్లుగా తాజావార్తలు వచ్చెను. దక్షిణమున క్యూబానునుండి ఉత్తరమున స్మాలెన్స్కు ఆవలకూడా విస్తరించిన యావత్తు రష్యను యుద్ధరంగంలోను రష్యనులు విస్తారంగా ముందుకు పోవుచున్నారు.

నీప్రో పెట్రోస్కు మొదలు ఉత్తరమున కీవునగరంవరకు రష్యనుసేన ఇప్పుడు నీపరు నది తూర్పు ఒడ్డున చేరియున్నది.

కొన్ని రష్యనుసేనలు ఇంకను ముందంజ వేసి అచట నీపరునదిని దాటి పడమటి యొడ్డుకు కూడా చేరెను.

నీపరునదిని రష్యనులు దాటుట

మాస్కో, సెప్టెంబరు 26:—

రష్యను సేనలు నీపరునదినిదాటి పడమటి యొడ్డుకుచేరి అక్కడ కొన్ని రేవు స్థలములను కట్టుదిట్టము చేసికొనెను.

కీవు నగరమునకున్నూ, నీప్రోపెట్రోస్కు నగరమునకున్నూ మధ్య నీపరునది పడమటి యొడ్డుకు రష్యనుసేన చేరెను. కీవు నగరమునకు 17 మైళ్ల దూరములోనున్న బ్రోవారీ అను పట్టణమును రష్యనులు ఆక్రమించిరి.

ఉత్తరమున స్మాలెంస్కు ప్రాంతంలో కూడా నీపరునదిని రష్యనుసేనలు దాటెను.

నీపరునది పశ్చిమతీరము వెంట రష్యను సేనలు వైటు రష్యాలోనికి పోవుచున్నవి.

వెలిజురంగములో రష్యనుసేనలు పోలెండు సరిహద్దుకు 120 మైళ్లలో వున్నవి.

గత కొలదివారములోను స్మాలెంస్కు, బ్రియాంస్కు, వెలిజువంటి చాలా ముఖ్య నగరమును రష్యనుసేనలు ఆక్రమించుకోగల్గెను.

స్మాలెంస్కువద్ద వైటెస్కు నగరం ఓర్షానగరం పట్టుకోవలెనని రష్యనుసేన ప్రక్కవాటుగా ముందుకు పోవుచున్నది.

చెర్కాసీవద్ద యుద్ధము

నీప్రోపెట్రోస్కు సమీపంలో చెర్కాసీవద్ద యుద్ధము జరుగుచున్నది. క్రెమెంచెంగు ముట్టడికై సేనలు అటు ఇటు ఆవరించుచున్నవి. రష్యనులు రెండువైపుల నుంచి ఆవరించుచుండగా క్రెమెంచెంగు నుండి జర్మనుసేనలు పారిపోవుచున్నవి.

నీప్రోపెట్రోస్కుకు రెండు వైపులను రష్యను సేనలు వచ్చి చేరుచున్నవి.

నీప్రోపెట్రోస్కునకు 22 మైళ్లు వాయవ్యంగా ఉన్న పెట్రికోవగరం రష్యనులచే ఆక్రమింపబడెను. ఇది నీపరునదికి 10 మైళ్ల దూరంలో ఉన్నది.

కోలెలియాకీ అనేపట్టణము వైవెంచెంగుకు 30 మైళ్లు తూర్పుగా ఉన్నది. ఇది రష్యనుల వశమయినది. నీప్రో పెట్రోస్కుకు 18 మైళ్లు వాయవ్యంగా ఉన్న యెలిజావెటోగ్రా అనుపట్టణము రష్యనుల వశమైనది. ఇది నీపరునదికి 8 మైళ్లదూరంలో ఉన్నది.

బ్రోవరీ అనుపట్టణము కీవుకు 7 మైళ్ల యీశాన్యంగా ఉంది. ఇది ముఖ్యమయిన రైల్వేజంక్షను. ఇచటినుండి క్రెమెంచెంగుకు రైలు పోవును. బ్రోవరీ రష్యనువశమైనది.

బ్రియాంస్కు గోమెలు లైనుమీద నున్న క్లింట్సీపట్టణము గోమెలుకు 60 మైళ్లు యీశాన్యంగా ఉంది.

పోలెండు సరిహద్దులకు 80 మైళ్లలో రష్యనుసేన

స్మాలెంస్కుకు వాయవ్యంగా పోయిన రష్యనుసేన వైటురష్యాలోనికి ప్రవేశించెను. నేటిరాత్రి రష్యనుసేనలు పోలెండు సరిహద్దులకు 80 మైళ్లదూరములో ఉన్నది. బ్రోవాయాపట్టణము వైటురష్యాలో 30 మైళ్లు ప్రవేశిస్తే వస్తుంది. అది రష్యనుల వశమైనది.

వైటెస్కు అనే రైల్వేజంక్షనుకు 30 మైళ్లు ఉత్తరంగా రష్యనులు పోయిరి.

రష్యనులు నేడు స్మాలెంస్కుమీదుగా వైటురష్యాలో ప్రవేశించి వెలిడుకు వాయవ్యంగా పోయి పోలెండు సరిహద్దులను సమీపించుచున్నారని రూటరు విలేఖరి నేటిరాత్రి తెలియజేసెను.

స్మాలెంస్కునగరం సంపూర్ణ శిథిలావస్థలోనున్నది

జర్మనులచే స్మాలెంస్కునగరం పూర్తిగా శిథిలమొనర్పబడెను. రష్యనులు తిరిగి స్మాలెంస్కు నగరంలో ప్రవేశించగానే స్మాలెంస్కు పౌరులు అమితానందభరితులైరి.

రాస్లావులువద్ద జర్మనులు నిర్మించి యుంచిన దుర్గశ్రేణి అత్యద్భుతముగా నున్నదని ప్రవాదాపత్రిక ప్రత్యేకవిలేఖరి వ్రాయుచున్నాడు. ఆ దుర్గములనన్నిటిని జర్మనులు విడిచిపెట్టిపోయిరి.

జర్మనులచే స్మాలెంస్కునగరం పూర్తిగా తీసులబెట్టబడెను. శనివారం ఉదయం 8 గంటలకు రష్యనుసేనలు స్మాలెంస్కులో ప్రవేశించినదాకా అగ్నిజ్వాలలు పొగాకప్పి వేసియుండలేదు. కొలది ఇండ్లుమాత్రం ఈ అగ్నిజ్వాలలను తప్పించుకో గల్గెను.

జర్మను ప్రకటన

బర్లిను, సెప్టెంబరు 26:—

జర్మను వార్తాసంఘం ఇట్లు ప్రకటించెను:—రష్యను యోధులు ఆకాశగోడుగుబత్తో విమానాలనుండి దిగుచున్నారు. నీపరునది మధ్యభాగంలో జర్మనుసేనల వెనకవైపున దిగుచున్నారు. రష్యనులు కొలది దివిజులసేనను మాత్రమేగాక చాలా పెద్ద సైనిక వాహినులను బ్రహ్మాండంగా యుద్ధరంగంలోనికి తీసికొని వచ్చుచున్నారు.

నీపరులో మునిగి చనిపోయిన జర్మను సేన

మాస్కో, సెప్టెంబరు 26:—

నీపరునదిలో చాలామంది జర్మను సైనికులను రష్యనులు పడద్రోసిరి. చాలామంది నీటిలో చనిపోయిరి. యుద్ధరంగంలో 600 మంది చనిపోయిరి. ఈయుద్ధం క్రిమెంచెంగు వైపున జరుగుచున్నది.

ఉత్తరరష్యాలో వైటెస్కు నగరని వైపుగా పోయిడి రష్యనుసేన నెత్రానదిం ఆస్టగునదిని దాటెను.

ఐరోపాలో నార్వేభవిష్యత్తు

హిట్లరు వ్యగల్భములు

బ్రిడ్జిలిన్, సెప్టెంబరు 27:—

ఐరోపాలో నార్వేస్థితిని గూర్చి హిట్లరు గావించిన ఈ క్రింది ప్రకటనను ఎర్నోబెను నందలి రీచ్ కమిసారు మేజర్ క్విస్లింగు సమక్షమున 'ఫురార్‌కోరు' కు చదివి వినిపించెనని జర్మన్ న్యూస్ ఏజన్సీ తెలుపుచున్నది.

బాల్టి విజయము నాశము చేయుటకును, బాల్టి విక్కులకు సహాయము చేయుచున్న ధనస్వాములు బృందమును నాశము చేయుటకును మనము చావో బ్రతుకో తేలవలసిన పోరాటమునందు నిమగ్నమై యున్నాము. ఐరోపా యందలి పాశ్చాత్య విజ్ఞానమును, నాగరికతను నాశముచేయుటకు ధన స్వాములగు ఆంగ్లేయులును, అమెరికనులు మాస్కో యందలి తమ యాదమిత్రులకు తోడ్పడుచున్నారు. ఈఅనర్థము నెదుర్కొనుటకుమనము పోరాడుచున్నాము. ఈ పోరాటములో చాల జననష్టము, ఆస్తినష్టము కలుగుచున్నది. ఈ భారమును ముఖ్యముగా జర్మనులే వహించుచున్నారు. ఈ యుద్ధ ఫలితములపై జర్మనుప్రభుత్వ భవిష్యత్తు మాత్రమే గాక జర్మను జాతి ప్రజలయొక్కయు, ఐరోపా ఖండముయొక్కయు భవిష్యత్తు ఆధారపడి యుండునని యెరిగియుండుటచే, విజయముకలిగి, ఐరోపాలో శాంతి యుతమగు వ్యవస్థ యేర్పడగలదను అచంచల విశ్వాసముతో ఈ త్యాగములను ముందుగూడ చేయుటకు జర్మనీ కృతనిశ్చయమై యున్నది.

ఐరోపాఖండముయొక్క ఆర్థికఆధ్యాత్మిక సంపదను పునరుద్ధరించుటకు జర్మనులు పూనుకొనియున్నాడు. ఈ మహాసంగ్రామము విజయవంతముగా ముగిసినమీదట 'నేమనలిస్టు' సోషలిస్టు నార్వే స్వేచ్ఛా స్వాతంత్ర్యములతో నలరారవలెననుటయే హిట్లరు దృఢసంకల్పము. ఐరోపాభద్రతకు అత్యావశ్యకమగు అధికారములను మాత్రమే నార్వే అందరితేమమును కనిపెట్టియుండు సంస్థపరము చేయవలసియుండును. ఎందువల్లనగా, యిట్టిసంస్థయే వివిధదేశములకు భద్రతచేకూర్చగలదు.

హిట్లరుకు జరిమానా విధించిన జడ్జి మరణము

న్యూయార్కు, సెప్టెంబరు 26:—

వెనుక కోర్టు ధిక్కారనేరానికై హిట్లరుకు 1000 మార్కులు (జర్మనునాణెము) జరిమానా విధించిన మాజీ జర్మను న్యాయమూర్తి డా॥ కర్టురోసెన్బెర్గు గారి శవము చనిపోయిరి. వారికి 67 యేండ్లు యుండెను. అతడు 1934 సంవత్సరము జర్మనీనుండి అమెరికాకు పలాయనమైపోయిరి.

ఓఘాంటోనదిఒడ్డున బ్రిటిషుసేనలు

ఇటలీలో మిత్రసేనలవిజయాలు

ఆల్జీర్సు, సెప్టెంబరు 26:—

ఇటలీ తూర్పుకోస్తావెంట బారీరేవునుండి వాయవ్యంగా బ్రిటిష్ అష్టమసైన్యం ఇంతవరకు 37 మైళ్లుపోయి ఓఘాంటోనదివరకు చేరెను.

ఉత్తర ఇటలీలో ఫాగియాదగ్గర జర్మనుల విమానాశ్రయములు చాలా కలవు. యీ విమానాశ్రయములకు 30 మైళ్లదూరంలో ఇప్పుడు బ్రిటిషు అష్టమసైన్యం చేరియున్నది.

(1) స్పినాజోలా (2) ఆటెల్లా-బ్రిటిషు సైన్యం అక్రమించెను

స్పినాజోలా అను పట్టణమున్నూ ఆటెల్లా అను పట్టణమున్నూ బ్రిటిషు అష్టమ సైన్యముచే ఆక్రమింపబడెను.

కావాడిటెర్మీ అమెరికనుసేనవశమైనది

సాలెర్నోనుండి 7 మైళ్లదూరంలో నోసిరాకు నేపిల్సుకు పోయెడి రస్తామీద నున్న కావాడిటెర్మీ అను ప్రదేశమును అమెరికను పంచమసైన్యం ఆక్రమించెను. సాలెర్నోకు తూర్పుగా 28 మైళ్ల దూరంలో నున్న పెటెల్లియా యున్నూ, వాల్వాయున్నూ అమెరికను పంచమ సైన్యముచే ఆక్రమింపబడెను. అనగా అమెరికను సైన్యం 10 మైళ్లు ముందుకు పోయెను.

ఫాగియా విమానాశ్రయాలు జర్మనుల కుపయోగపడుటలేదు

ఉత్తర ఇటలీలోని ఫాగియాదగ్గరనున్న విమానాశ్రయములను జర్మనులు ఉపయోగించుటలేదు.

దక్షిణమునున్న టరాంటోనుండి ఉత్తరమున ఉన్న ఫాగియావరకు పోవు రైలు మార్గంమీద స్పినాజోలా అనే రైల్వేజంక్షనుకలదు. ఇది అడ్రియాటిక్కు కోస్తా (ఇటలీ తూర్పుకోస్తా) నుంచి 25 మైళ్లలో తిట్టుగాఉంది.

పర్వతప్రాంతములగుండా పోరాటం

జర్మను సైనికులు పర్వతములలో పారుకొనియున్నారు. అమెరికను పంచమసైన్యం యీ పర్వతములగుండా కొంచెంకొంచెంగా ముందుకు సాగుచున్నది. గుట్టలమీదకు గుట్టలమీదకు అమెరికను సైనికులు తమ ఫిరంగులను తామే చేతులతో యీడ్చుకొని పోవుచున్నారు. కొండలలోని గ్రామములు కొన్నింటిని యీ అమెరికను సైన్యం ఆక్రమించుచున్నది. సాలెర్నోకు వాయవ్యంగా ఉన్న కావాడిటెర్మీనీ అనే గ్రామాన్ని ఆక్రమించుటకు అమెరికనులు చాలా కఠినయుద్ధం చేసారు.

బ్రిటిషు అష్టమసైన్యం నిన్న 25 మైళ్లు ముందుకు నడచెను. అష్టమసైన్యం గంటకొక మైలుచొప్పున ముందుకు నడచెను.

అమెరికను పంచమసైన్యం కొండలోయలుండా ఒక్కొక్కగజం చొప్పున ముందుకు నడచుచున్నది. గత 24 గం॥లలోను ఒకమైలు ముందుకు పోయెను. అమెరికను సేనతో జర్మనులు తీవ్రంగా ప్రతిఘటించి పోరాడుచునే యున్నారు. కాని బ్రిటిషు అష్టమసైన్యంతో జర్మనులింకను పెద్ద పోరాట మేమియు చేయుటలేదు.

ఫాగియా విమానాశ్రయములు ఖాళీ చేయబడెను

ఉత్తర ఇటలీలో ఫాగియాదగ్గర నున్న 12 విమానాశ్రయములలో జర్మను విమానాలు లేవు. ఆ విమానాశ్రయములను ఖాళీ చేసి వెళ్లిపోయినవి.

ఇటలీలో జర్మనులపై తిరుగుబాటు

ఇటాలియనుల వద్ద తుపాకులుండరాదని ఉత్తరువు

ఇటలీ మధ్యభాగంలోనుంచి, సెప్టెం 26:—కైరోనుస్సులోనీ ఇటాలియనులను హెచ్చరిక చేస్తూ చేసిన కొత్తప్రసంగం నేడు జర్మను కంట్రోలులోని ఫాసిస్టురేడియోలో చెప్పబడెను:—

"నేడు మనకు చావో బ్రతుకో తేలవలసిన సమయం. ఇప్పుడు మీరు ముసులోనీ పక్షమునే చేరి నిలువబడగలరని నమ్ముచున్నాను" అని ప్రకటింపబడెను.

18 సం॥ మొదలు 28 సం॥ వరకు వయస్సుగల ఇటాలియనులందరూ జర్మను ఆక్రమిత ఇటలీలో నిర్బంధవిధిగా కార్మికవర్గంలో చేరి ఫ్యాక్టరీపనులు వగైరా పనులుచేయవలెనని ఒక కొత్త ఉత్తరువు జారీచేయబడినని జర్మను రేడియోప్రకటించెను.

బడాగ్లియో ప్రభుత్వం శరణాగతి పత్రముపై (ఇటలీ యుద్ధవిరామపత్రముపై) సంతకముచేయుచుండిన నాడు 60 వేల జర్మను సైనికులు రోమునగర సమీపంలోనే ఉండిరి. వారు వెంటనే నగరంలోనికి ప్రవేశించిరి. ఫాసిస్టుపటాలముకూడా వారిపక్షమునే నిలచెను. వారిని ధిక్కరించిన ఇటాలియను పౌరులమీద మరఫిరంగులను కాల్చిరి. ఆనాడు రోమునగరవీధులలో జరిగిన పోరాటంలో 5 వేల మంది ఇటాలియనులు మరణించిరి.

రైలుమార్గాలు భేదించు ప్రయత్నం

స్టాకుహోం, సెప్టెంబరు 26:—

స్వీడెనులోని డాగెన్సునిపాటకు పత్రికకు స్విజర్లాండులోని జూచిక్కునగర విలేఖరి యిట్లు వ్రాసెను:—

ఇటలీలోని తిరుగుబాటుదార్లు ఇటలీ నుంచి జర్మనీకి పోయెడి బ్రెన్నరుకొండ కనుమలోని రైలుమార్గాన్ని భేదించుటకు ప్రయత్నములు చేయుచున్నారు. పీడ్మాంటు వద్దను లెనిసు నగరంలోను ఇటువంటి తంత్రము జరుగుచున్నది. ద్రోహులవైనను పట్టుబడినచో అట్టివారున్నూ వారి కుటుంబీకులున్నూ తుపాకులతో కాల్చి చంపివేయబడుదురని జర్మనులు బెదరించుచున్నారు. ప్రజలలో ఎవరి వద్దనైనను తుపాకులన్నయెడల అట్టివానిని అధికారులకు ఒప్పజెప్పనియెడల అట్టివారికి మరణదండన విధింపబడుననియు లేదా ఖైదు విధింపబడుననియు రోము రేడియోలో శనివారం రాత్రి ప్రకటింపబడెను. రేడియో వార్తలను ప్రసారంచేసే యంత్రములు అక్రమంగా ఎవరివద్ద ఉన్నప్పటికీ అట్టి శిక్ష లేవిధింపబడునని ప్రకటింపబడెను. కాని యీ ఉత్తరువుల ఫలితం ప్రయోజనం ఇంకా కన్పించలేదు.

బ్రెన్నరు కనుమమార్గమునకు సమీపంగా ఉన్న బోల్జానో నుండి వెరోనాకున్నూ బొలోనాకున్నూ పోయెడి రైలుమార్గము మీద నిన్న మిత్రవిమానములు బాంబులు వేసెను. జర్మను విమానాలు ఎదిరించి పోరాడెను. 4 జర్మను విమానాలు పడగొట్టబడెను.

దూరప్రాచ్యంలోసైనికాధిపత్యం

మౌంటుబాటనునియామకం జెనరలు మేకార్థరుకు ఆగ్రహం కలిగించినదా?

న్యూయార్కు, సెప్టెంబరు 25:—

మౌంటు లూయీ బాటను ప్రభువు తూర్పు ఆసియాకు కొత్త సర్వసేనానిగా నియమింపబడుటవల్ల సైనికులలో తీవ్రమైన అసంతృప్తి కలిగినదని తెలియవచ్చుచున్నది. సర్వసేనానులు జనరలు మాక్‌ఆర్థరుగారికే యుండవలెనని అమెరికా సైనికనౌక పత్రిక తెలుపుచున్నది. సైనిక సర్వాధిపత్యము ఒకరికే ఒప్పజెప్పకూడదనే ఉద్దేశ్యంతో కాబోలు క్విబెకునందు లూయీమౌంటుబాటన్ ప్రభువుదూరప్రాచ్యమున తూర్పు ఆసియారంగానికి సేనానిగా నియమింపబడెను. సర్వాధికారం జనరలు మాక్‌ఆర్థరుగారికి ఒక్కరికే యుండాలని సెనెటరు హాడ్లరుగారు యుద్ధరంగాలు దర్శించి తిరిగి అమెరికా వెళ్లునపుడు రూజువెల్టుగారితో చెప్ప ఉద్దేశించియున్నారని యీ పత్రిక తెలుపుచున్నది.

మౌంటుబాటెన్ నియామకం న్యాయమే

వాషింగుటను, సెప్టెంబరు 21:—

ఆసియా ఆగ్నేయమున మౌంటుబాటెన్ ప్రభువును సర్వసేనానిగా నియమించుట మిక్కిలి న్యాయమే యని సెనేటరుటిడింగ్సుగారు అభిప్రాయం తెలిపిరి. ఈ ఏర్పాటు జనరలు మాక్‌ఆర్థరుకు అగౌరవమని అనుకొనుట సరికాదు. ఈ ఇరువురు సేనానులకు ప్రత్యేకాధికారములు యుండగలవు-ఫిలిపైను మీదుగా జపానుమీదికి దెబ్బతీయుటకు జనరలు మాక్‌ఆర్థరుగారికి స్వాతంత్ర్యము యుండాలి యున్నది.

పత్రికల విమర్శలు

చర్చిలు రూజువెల్టుగార్లు క్విబెకులో వేరుగా నిర్ణయించి యున్నప్పటికిని దూరప్రాచ్యంలో జపానుమీద యుద్ధంజరిపే సర్వాధికారము జనరల్ మాక్‌ఆర్థరుగారికే యుండవలెనని అమెరికా సైనికనౌక పత్రిక తెలుపుచున్నది. సైనిక సర్వాధిపత్యము ఒకరికే ఒప్పజెప్పకూడదనే ఉద్దేశ్యంతో కాబోలు క్విబెకునందు లూయీమౌంటుబాటన్ ప్రభువుదూరప్రాచ్యమున తూర్పు ఆసియారంగానికి సేనానిగా నియమింపబడెను. ఈ కారణంవల్ల జనరలు మాక్‌ఆర్థరుగారు కూడ ఈ పద్ధతి మనఃపూర్వకముగా ఆమోదించలేదు. జపానుమీద ఫిలిపైనుమార్గంమీదుగా దెబ్బతీయుట సుకరమని జనరలు మాక్‌ఆర్థరు తెలిపియుండెను. కాని దానిని నిరాకరించి బర్మామీదుగా దెబ్బతీయుటకు కొత్తసేనాని నియమింపబడెను. దీనిబట్టి మాక్‌ఆర్థరు రంగము అప్రధానముగా నెంచబడుచున్నదని అర్థమగును.

జమ్ములోపోలీసుకాల్పులు

7 మరణాలు : 34 గురు గాయపడిరి

శ్రీనగర్, సెప్టెంబరు 26:—

సెప్టెంబరు 24 తేదీన జమ్ములో (కాశ్మీరసంస్థానము) పోలీసువారు తుపాకులు కాల్పుటచేత 7 గురు మరణించిరి. ప్రజలలో 9 మంది, పోలీసులలో 25 మంది గాయపడి రని అధికారరీత్యా తెలియుచున్నది.

శాసనసభకు సంస్థానాధిపతి సందేశం

"నేడు ప్రజాసభ సమావేశమైనప్పుడు సంస్థానాధీశ్వరుడు సభకు పంపిన ఈ క్రింది సందేశమును సభాధ్యక్షుడు చదివి వినిపించెను:—

జమ్మునగరములో తలవని తలంపుగా సంఘటనలు జరిగినట్లు రాత్రిప్రొద్దుపోయి తెలియవచ్చెను. ఈ అల్లరులకు కారణమిప్పుడు నిర్ణయింప వీలులేదు. ఆ ప్రదేశములో విచారణజరిగిన తరువాత నిర్ణయింపవలసియున్నది. ప్రధానియో రెవిన్యూమంత్రియో జమ్మువెళ్ళవలసియుండుటచేత సభను అక్టోబరు 4 తేదీ వరకు వాయిదా వేయుచున్నాను."

తరువాత సభ వాయిదా వేయబడెను. వెంటనే ప్రధాని, రెవిన్యూమంత్రి జమ్ముకు బయలుదేరి వెళ్ళిరి.

అల్లరులకు కారణము

జమ్ము సంఘటనల విషయమై అధికారరీత్యా వచ్చినవార్తలవల్ల ఈ క్రిందివిషయములు తెలియుచున్నవి:—

సెప్టెంబరు 23 వ తేదీన జనసమూహము సిటీ పోలీసుస్టేషను వద్ద సమావేశమై గవర్నరుకారు తగులబెట్టిరి. సీనియర్ పోలీసు సూపరింటెండెంటు కారుపై బడిరి. పోలీసులాఠీని ఒక సుంటలో పడద్రోసి దానికి నిప్పంటించ బ్రయత్నించిరి. 24 తేదీన సభలు, ఊరేగింపులు జరుగరాదను ఉత్తరువుకు వ్యతిరేకముగా జన సమూహము నగర చౌకువద్ద చేరి ఆత్మేపణీయములగు కేకలు వేయదొడగిరి. వెళ్లిపొమ్మని యెంత చెప్పినను వారు వినలేదు. అందుపై లాఠీఛార్జికి ఉత్తరువు గావింపబడెను. ప్రజలందుకు లక్ష్యపెట్టక సిటీ పోలీసుస్టేషనువైపు వెట్టుకొనిపోవుచుండిరి. జనులు పోలీసులకంటె చాలా అధిక సంఖ్యాకులుగా నుండుటవల్లను, దౌర్జన్యంగా ప్రవర్తించుచుండుటవల్లను జిల్లా మేజస్ట్రేటు పోలీసులకు సహాయముగా మిలిటరీవారిని రప్పింపవలసినవాడయ్యెను.

జనసమూహము వెళ్లిపోవునట్లు కనబడకపోవుటవల్లను, ఎక్కువ అల్లరిగా ప్రవర్తించుచుండుటవల్లను తుపాకులు కాల్పవలసినదని జిల్లా మేజస్ట్రేటు 12 మంది పోలీసులకు ఉత్తరువుగావించెను. ఇందువల్ల పైని చెప్పినట్లు 7 మంది మరణించిరి. 9 మంది గాయపడిరి. 25 మంది పోలీసులకు గాయములు తగిలెను. రాత్రి సమయమున యెవ్వరు బయటికి రాగూడదను ఉత్తరువు అమలుచేయబడినది. రాత్రిసమయమున మిలటరీవారు నగరములో గస్తీతిరుగుచున్నారు.

'జమ్ములో నేర్పడిన ఆహారదుస్థితిని తొలగించుటకు ప్రభుత్వమువారు చాల సహాయము చేసియుండిరి. ఇంకా సహాయము చేయు సంకల్పించుచున్నారు. ఇట్టి సందర్భమున జమ్ములో అల్లరులు జరుగునని మేమెన్నడును ఊహించియుండలేదు.' అని అధికారనివేదికలో కలదు.

మహారాజు ధారివిరాళము

ఆహారపదార్థములు కొరవడుటవల్ల జమ్ములో నేర్పడిన దుస్థితిని తొలగించుటకు కాశ్మీరు మహారాజుగారు 50 వేల రూపాయలు, మహారాణిగారు 5 వేలు, యువరాజుగారు 5 వేలు విరాళమిచ్చినట్లు ప్రకటన వెలువడినది.

యుగోస్లేవియాలో జర్మను సన్నాహాలు

భీకరపోరాటం జరుగుతోంది

స్టాక్‌హోం, సెప్టెంబరు 25:—

యుగోస్లేవియా, యుగోస్లేవ్ సరిహద్దుమధ్య కూర్పు ఆస్ట్రియాలో జర్మనులు బలమైన సైనికసన్నాహాలు చేస్తున్నారు. ఈ సేవలను ఇటు బ్రెన్నరు కనుమకుగాని అటు బాల్కనులకుగాని తరలించవచ్చును. అని స్వెంస్కా బ్లాడెట్ బెర్న్ మిఖిరిచ్ అన్నాడు.

గోరిల్లాల పోరాటం

యుగోస్లేవ్ సేనలో లిబరేషను ఆర్మీ వారికింది ప్రకటన చేసినట్లు ఆదివారం యుగోస్లేవ్ రేడియో చెప్పింది. జర్మనులు దాడిని పార్టిజన్ సేనలు దృఢసంకల్పంతో ఎదుర్కొనుచున్నవి. పెటినానదీప్రాంతములో భీకరమైన యుద్ధాలు జరుగుచున్నాయి. క్రోషియన్ తీరాన, సుసక్‌కోసంకూడా పోరాటం సాగుతోంది. సుసక్‌లో చాల భాగం పార్టిజన్లు చేతులోనేవుంది. స్లోవినియాలో లబ్లుజానా వద్ద నాల్గు చిన్నపట్నాలను పార్టిజనులు ఆక్రమించుకొన్నారు. స్లావినియాలో జర్మనుల వత్తిడివల్ల గోరిజీయా విమానాశ్రయాన్ని, ఆ పట్నానికి దక్షిణభాగాలను పార్టిజనులు ఖాలీ చెయ్యవలసి వచ్చినా గారిజియా చుట్టుప్రక్కల ఇంకా పార్టిజనులే ప్రబలంగా ఉన్నారు. స్లిట్‌వద్ద చాలా జర్మనుదాడులు నిరోధింపబడినవి. సూనక్‌పట్న పీఠంట్లో పోరాటం జరుగుతోంది. డాల్మటియాలో జర్మనుదాడి నెదిర్చిరి జాగ్రబ్‌నుంచి బెల్గ్రేడ్‌వరకూ కొద్ది దూరము రైల్వేలైను భేదించిరి. ఒక రైలును విరుగద్రోసిరి.

అంకారా, సెప్టెంబరు 26:—

టర్కీ - రష్యా సరిహద్దున సంఘర్షణలు జరిగినట్లునూ, ఉభయపక్షమునకు, చాలానష్టం కలిగినట్లునూ, జర్మనులు చేయుచున్న ప్రచారం నిజముకాదని పరిస్థితులు ప్రశాంతంగానే వున్నవనీ టర్కీ వార్తాసంఘం చెప్పినది.

110 శవములు దహనము

నిన్న హిందూ సత్కారసమితివారును, అంజుమన్ మఫిదుల్ ఇస్లామ్‌వారును కలిసి 110 మంది క్షుధార్తుల శవములను దహనము చేసిరి. ఈ శవములలో 71 ఆసుపత్రుల నుండియు 24 పోలీసుల ద్వారాను వచ్చెను. నిన్న పోలీసువారు వీధుల నుండి 29 క్షుధార్తుల శవములను తీసివేసిరి.

శుక్రవారమునాడు కలకత్తాలో హిందూ సత్కారసమితివారు 44 శవములను, అంజుమన్ ముఫీద్‌ఉల్ ఇస్లామ్‌వారు 34 శవములను దహనము చేసిరి. వీనిలో 32 పోలీసుల ద్వారాను, 46 ఆసుపత్రుల నుండియు వచ్చెను.

5 వారములలో 1224 చావులు

ఆగస్టు 16 తేదీనుండి సెప్టెంబరు 23 తేదీ వరకు కలకత్తా ఆసుపత్రులలో 4918 క్షుధార్తులు చేర్చుకొనబడిరి. వీరిలో 1224 చనిపోయిరి. అని స్టేట్సుమెనుపత్రిక వ్రాయుచున్నది.

గత మూడువారములలో మిట్‌ఫోర్డు ఆసుపత్రిలో 331 క్షుధార్తులు చేర్చుకొనబడిరి. ఆసుపత్రిలో 47 గురు మరణించిరి. 32 విడుదలయైరి.

గరిష్ఠధరల నిర్ణయము

బియ్యం గరిష్ఠధర మణుగుకు 20 రూపాయలుగాను, వడ్ల గరిష్ఠధర మణుగుకు 10 రూపాయలుగాను బెంగాల్ ప్రభుత్వంవారు నిర్ణయించిరి. ఈ ధరలకుమించి అమ్ముటారికి చే. రు. నిబంధనల ననుసరించి 8 సం॥ శిక్షు, జరిమానా విధింపబడుననియు, సరుకు జప్తు చేయబడుననియు ప్రభుత్వంవారు ప్రకటించిరి.

నూలువడుకు పరిశ్రమకు ప్రోత్సాహము

5 వేలమంది నూలువడుకు వారికిని ఈ నూలు నేయువారికి మూడువేలపాటు సహాయము చేయుటకై కరువుసహాయ సంఘమువారొక ప్రణాళికను తయారుచేసిరి. ఇందుకు ఒకలక్ష 50 వేల రూపాయలు ఖర్చగును. ఈ సంఘమువారు బెంగాలులో చాలా పత్రములను, చవక ధాన్యదుకాణములనుగూడ నెలకొల్పెదరు.

కనడాలో ధాన్యసమృద్ధి: కలకత్తాలో ఆకలి మరణాలు

హాస్యాస్పదమని డెయిలీహెరాల్డు విమర్శ

లండను సెప్టెంబరు 26:—

ఒకవైపున కలకత్తాలో ఆకలిబాధతో ప్రజలు మరణించడం మరియొకవైపున కెనడాలో ధాన్యసమృద్ధి వినియోగంవిషయమై ఆందోళన హాస్యాస్పదంగ వున్నవని సూచిస్తు 'డెయిలీహెరాల్డు' పత్రిక ఈ క్రింది సంపాదకీయవ్యాసం ప్రకటించింది:—

కలకత్తాలో ప్రజలు తిండిలేక మలమల మాడుచున్నారనియు, చచ్చిపోవుచున్నారనియు వార్తలు వచ్చుచున్న సమయమున అక్షరాజ్యముల పట్టునుండి విడుదలచేయబడు దేశములకు ఆహారము సమకూర్చుటకై మిత్రదేశములవారు ప్లానులు తయారుచేయుచున్నారను వార్తలు హాస్యాస్పదముగా నున్నవి మిసులుగా నున్న గోధుమలను యెట్లు వినియోగింపవలెనను చింత కెనడాను వేధించుచున్నదని తెలిసికొనుట మరింత హాస్యాస్పదముగా నున్నది. ఇండియా ప్రభుత్వమును, బ్రిటిషు ప్రభుత్వమును యెదుర్కొనుచున్న యిబ్బందులను తొలగించుటకు వీలైన చర్యలన్నియు గైకొనబడెనని పార్లమెంటుకు సంపూర్ణ విశ్వాసము కలుగవలెను. ఇప్పుడు కామన్సుసభకు మరల విరామము లభించినది. ఈ విరామకాలములో యితర విషయములతోబాటు భారతదేశములో నేర్పడిన ఆహారదుస్థితిని చక్కదిద్ది యుండినచో చాలా ప్రయోజనకరముగా నుండెడిది.

వారిపాలిటు సూచనలు

బెంగాలునందలి ఆహారసమస్యను పరిష్కరించుటకు నేటి డెయిలీహెరాల్డు పత్రికలో హారీపాలిట్ గారీక్రింది సూచనలు గావించుచున్నారు:—

ప్రభుత్వమువారు తమవద్దనున్న నిలువసరుకును విడుదలచేసి, వెంటనే దానిని ఉచితముగా పంచిపెట్టుటకు యేర్పాట్లు చేయవలెను. (2) దాచియుంచబడిన ధాన్యములను, బియ్యమును జప్తుచేయవలెను. (3) దక్షిణ ఆఫ్రికా, ఆస్ట్రేలియాలలో నిలువ చేయబడిన అదనపుసరుకును నౌకలలో భారతదేశము పంప యేర్పాట్లు చేయవలెను. ఈ కోర్కెలను లేబర్‌పార్టీవారు సమర్థింపవలెను.

కలకత్తాలో 54 చావులు

కలకత్తా, సెప్టెంబరు 26:—

నిన్న కలకత్తా ఆసుపత్రులలో 247 మంది క్షుధార్తులు చేర్చుకొనబడిరి. వీరిలో 54 గురు మరణించిరి. 78 గురు విడుదలయైరి అని బెంగాలు ప్రభుత్వమువారు ప్రకటించుచున్నారు.

110 శవముల దహనము

నిన్న హిందూ సత్కారసమితివారును, అంజుమన్ మఫిదుల్ ఇస్లామ్‌వారును కలిసి 110 మంది క్షుధార్తుల శవములను దహనము చేసిరి. ఈ శవములలో 71 ఆసుపత్రుల నుండియు 24 పోలీసుల ద్వారాను వచ్చెను. నిన్న పోలీసువారు వీధుల నుండి 29 క్షుధార్తుల శవములను తీసివేసిరి.

శుక్రవారమునాడు కలకత్తాలో హిందూ సత్కారసమితివారు 44 శవములను, అంజుమన్ ముఫీద్‌ఉల్ ఇస్లామ్‌వారు 34 శవములను దహనము చేసిరి. వీనిలో 32 పోలీసుల ద్వారాను, 46 ఆసుపత్రుల నుండియు వచ్చెను.

5 వారములలో 1224 చావులు

ఆగస్టు 16 తేదీనుండి సెప్టెంబరు 23 తేదీ వరకు కలకత్తా ఆసుపత్రులలో 4918 క్షుధార్తులు చేర్చుకొనబడిరి. వీరిలో 1224 చనిపోయిరి.

WANTED

WANTED 350 CANDIDATES FOR Training of Railway services as Guards Station Masters, Signallers, Ticket-Collectors etc. Free quarter. Railway fare paid. Scholar ship Rs. 120/-. Apply with -/1/6 to Director, All-India Railway Commercial & Telegraph School, Daryagunj, Delhi.

టెండరు నోటీసు

ఈ క్రింద వివరించిన పనులకు టెండర్లు పిలవడమైనది. టెండర్లు సీలు జేసి 26-10 43 తారీఖున సాయంత్రము 5 గంటలలోగా కడప డిస్ట్రిక్టుబోర్డు ఇంజనీయరువారికి చేరునట్లు పంపుకొనవలెను. ఈ పనులకు సంబంధించిన ప్లానులు వగైరా యితర వివరములు తెలుసుకొన గోరువారు డిస్ట్రిక్టుబోర్డు ఇంజనీయరువారి ఆఫీసులో ఆఫీసు జరుగుకాలములో తెలుసుకొనవచ్చును. టెండరు నమూనా ఫారములు పని ఒకటికి రు. 2/- రునుము కట్టిన యడల ఇవ్వబడును.

1. పెన్నాఱు నదికి సిద్ధవటము దగ్గర కాజ్వేపని. రు. 99000
2. నుద్దనూరు జమ్మలమడుగు రోడ్డులో మైలు 10/4, 11/2 లో పెన్నారు నదికి కాజ్వేపని. రు. 62900
3. కోడూరు చిట్వేలికోడ్డులో 0/8 మైలులో గుండజనదికి కాజ్వేపని. రు. 15500
4. కడప బాలుపల్లిరోడ్డు 52/5 మైలు నుండి ఎర్రగుంట్ల కోటకు రోడ్డువేయుట. రు. 38000

హెచ్. ఆర్. శాయోజిరావు, డిస్ట్రిక్టుబోర్డు ఇంజనీయరు, కడప, 24-9-43.

నోటీసులు

మద్రాసు స్మాల్ కాజు కోర్టు

సూటు నెం. 3096 ఆఫ్ 1948

వాదులు:-యండలూరు ఉత్తయ్య, యండలూరు అక్కమ్మ.

ప్రతివాదులు:-బెజవాడ చిన్న కొండయ్య, బెజవాడ మరియమ్మ, యెల్లుపల్లి రోశయ్య.

ఇందు మూలముగా తెలియజేయున దేమనగా రు 205లు. ఖర్చులతో సహా రాబట్టుకొనుటకు వాది ప్రతివాదిపై చేసిన దావా ఆఖరు తీర్మానానికి మూడవ జడ్జిగారి యెదుట విచారణకు 2-10-1943 తేదీన ఉదయం 11 గంటలకు వాయిదా వేయబడినది.

అల్లాడి సహస్రనామం, వాదుల కౌన్సెల్.

కాకినాడ మునిసిపాలిటీ

కాకినాడ వాటర్ వర్క్సులోని ప్రైజర్ ట్యాంకు 11-10-43 తేదీన మధ్యాహ్నం 3-30 గంటలకు ఈ దిగువ సంతకముచేసినవారిచే ఏలము వేయబడును.

ట్యాంకు కూకం - దాదాపు 14½ హండ్రెడ్ వెయిట్లు - ప్లేటు మందం ¼ అంగుళం - ట్యాంకు మెత్తని ఉక్కుతో చేయబడినది.

పాట పాడదలచినవారు ఆ సమయంలో పాడుకొనవచ్చును. ఇతర వివరాలు ఈ దిగువ సంతకముచేసిన వారివల్ల తెల్సుకొనవచ్చును. పాట జరిగే సమయానికి హాజరు కాలేనివారు తమ కొటేషనులను కవరులో పెట్టి సీలుచేసి రు 100 లు. ధరావతుతో పంపుకొనవచ్చును. సదరు కొటేషనులు, పాట సమయమున విచారించబడును.

కమీషనరు,
కాకినాడ మునిసిపాలిటీ.

గుంటూరు ప్రి॥ సబుకోర్టులో

O. S. No. 23 of 1943

వాది:—శ్రీశ్రీశ్రీ నిత్యప్రజ్ఞతీర్థస్వాముల వారు ట్రస్టీ of శ్రీ రామచంద్రస్వామి and the Head of శ్రీ వుత్తరాదిమఠము by his Power of attorny agent మార్కాపురము శ్రీనివాసాచార్యులుగారు.

ప్రతివాదులు:—దాట్ల ఆదెమ్మ and 66 others.

ఈ నెంబరు ప్రతివాదులుమీద వాది గారు తమకు రావలసిన Damages పూర్వకమైన ముక్తాబాపతు బాకీ రు 3031-5-6 లకు దావాదాఖలు చెయ్యగా 34 ప్రతివాది గుడిమెళ్ల వెంకటాచారి సా॥ వినుకొండ తాలూకా గొల్లపాలెము; 37 వావిలాల సుబ్బయ్య సా॥ కొండరాజువోలు; 36 వావిలాల రాఘవయ్య సా॥ కొండరాజువోలు; 46 అనువోలు చిన సుబ్బారెడ్డి సా॥ గొల్లపాలెము; 57 ముల కాల మూర్తెయ్య సా॥ గొల్లపాలెములకు నోటీసునిమిత్తము 6-10-43 తేదీకి వాయిదా వేసినారు. గాన వారలకు ఆ తేదీనాటికన్న యడల వాయిదాకాలు పగలు 10 గంటలకు కోర్టుయెదుట హాజరై తెలియపర్చుకోవలెను లేనియడల వారల పక్షమందు తీర్మానించబడును.

వజ్జుందాడు రంగారావుపంతులు, బి.ఏ. బి.ఎల్., వాది తరఫు ప్లీడరు.

గంటలవంవాంగం

స్వభాను నం॥ భాద్రపద బ॥ చతుర్దశి 1943 నం॥ సెప్టంబరు 28 మంగళ వారం

మం॥ చతు మ 3-36 పుబ్బ ఉ 11-17 వర్జ్యం రా 7-8 ల 8-47 కు.

బ॥ అమా॥ సెప్టంబరు 29 బుధవారం

బు॥ అమా సా 4-58 ఉత్త మ 1-14 వర్జ్యం రా 10-12 ల 11-54 కు.

ఆంధ్రపత్రిక

స్వభాను నం॥ భాద్రపద బ॥ త్రయో॥

సోమవారము

మనధర్మం

దుర్భరక్షామబాధకు లోనవుతూ వున్న బెంగాలు దుస్థితికి కుందని వారుండరు. వంగసోదరుల కడగండ్లు యావద్భారతదేశాన్నే గాకుండా, ప్రపంచదృష్టిని కూడా ఆకర్షించి, బ్రిటను, అమెరికా, ఆస్ట్రేలియా దేశాల్లో సంచలనం కలిగించినందుకు ఆశ్చర్యం చెందవలసిన పనిలేదు. భారతదేశంలో వివిధ రాష్ట్రాలనుంచి ప్రజలూ, పత్రికలూ, ధర్మసంస్థలూ ధనరూపంగా నేమి, ధాన్యరూపంగా నేమి ఎవరికి చేతనైన సహాయం వారు చేస్తూనే వున్నారు. చెన్నరాష్ట్ర ప్రజలు కూడా మధాశక్తి విరాళాలు పోగుచేసి, తక్కిన వారితోబాటు వంగరాష్ట్ర ప్రజలపట్ల తమ సానుభూతిని ప్రకటిస్తూవున్నారు. ప్రజలు చేయగల సహాయంవల్ల నైతేనేం, ప్రభుత్వంవా రవలంబించే పద్ధతులవల్ల నైతేనేం వంగరాష్ట్రానికి సంభవించిన దుస్థితి తొలగిపోయి, త్వరలో సాధారణ పరిస్థితి నెలకొనవలె నని ఆశించడంలో మే మెవ్వరికీ తీసిపోము. కాని, యావద్భారత సమస్యగా చేయబడి, ప్రపంచదృష్టిని సైతం ఆకర్షించిన వంగరాష్ట్ర సమస్య ముందు, వైశాల్యంలో గాకపోయినా బాధానుభవంలో అంత కేమాత్రం తక్కువ కాని మన యిరుగుపొరుగు సమస్యలను మన మెంతమాత్రం వుపేక్షించరాదు. చెన్నరాష్ట్రంలో రాయలసీమ, కేరళ ప్రాంతాల కాటక పరిస్థితిని గురించి మా పాఠకులకు శాత్తగా పరిచయం చెయ్యవలసిన పని లేదు. ముఖ్యంగా ఆంధ్రదేశానికి సంబంధించిన కడప, కర్నూలు, అనంతపురం, బళ్లారి, చిత్తూరుజిల్లాల్లో కాటకంవల్ల స్త్రీలు; పురుషులు, శిశువులు అనుభవిస్తూ వుండే పరిపరివిధములయిన కష్టపరంపరలను విలేఖరుల రిపోర్టుల ద్వారానూ, ప్రముఖుల వ్యాసాల ద్వారానూ, మా సంపాదకీయాల మూలంగానూ ఆంధ్రమహాజనులకు అనవరతం నివేదిస్తూనే వున్నాము. ప్రస్తుతం ఇక్కడ తడవ నవసరంలేని అనేక కారణాలవల్ల రాయలసీమ కాటక సమస్య వంగరాష్ట్రసమస్య వలె యావద్భారతీయ ప్రాముఖ్యం చెందకపోయి వుండవచ్చు. అంతమాత్రాన రాయలసీమ సోదరుల బాధానివారణకుగాను వ్యక్తిగతంగానూ, సాముదాయకంగా నూ మనంచేయవలసిన ప్రయత్నాల్లో లవలేశమైనా లోపంగానీ, యాదాలాపంగాని వుండరాదని మేము కోరుతున్నాము. ఆంధ్రరాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ, ఆంధ్ర రైతు సంఘం, ఆంధ్ర విద్యార్థి సంఘాల విజ్ఞప్తిని అనుసరించి ఈనెల 19-వ తేదీ కర్నూలు పట్టణ కమ్యూనిస్టులు రు 342 లు వసూలు చేసి బెంగాలు క్షామనిధికి పంపినట్లు విన్నాము. తాము క్షామదేవత కౌగిటిలో వుండి కూడా, తోడి భారతీయులైన వంగసోదరుల కష్టాలను సమభాగించుకునేందుకు సంసిద్ధులమేనని ఈ మూలంగా కర్నూలు పురవాసులు తమ ఔదార్యం ప్రకటించడం ప్రశంసార్హమే. ఇతే, ఇలాటి పట్టుల్లోనే మనం తర తమ జ్ఞానాన్ని కోల్పోకుండా జాగ్రత్త వహించవలసి వుంటుంది. కర్నూలు వసూళ్ల నాదర్శంగా జేసుకొని కాటకానికి ఆకరమైన రాయలసీమ ప్రాంతాన్నిట్లోనూ ఇదే విధంగా బెంగాలు నిధి వసూళ్లకై విపులమైన ప్రయత్నం జరిగేట్టుంటే మనం వంగరాష్ట్రసమస్యలో మునిగి, మన కండ్లయెదట కడుపుమాడి కృశించే ప్రజల కష్టనిష్ఠురాలను పుపేక్షించినవారం కావచ్చు. కాబట్టి, వంగసోదరులయెడ మన కున్న సానుభూతి తనకుమాలిన ధర్మంగా పరిణమించకుండా మాత్రం చూడవలెనని మా కోరిక.

ఆంధ్రమహాసభ పక్షాన అధ్యక్షులు సర్ విజయాగారు ప్రారంభించిన లక్షరూపాయిల నిధి నేటి వరకు పూర్తి కాలేదన్న సంగతిని ఇప్పట్లున మనం మరవరాదు. రాయలసీమ క్షామబాధానివారణకై ఆంధ్ర భీష్ములు దేశభక్త వెంకటప్పయ్య పంతులుగారు బొంబాయి నగరంలో భిక్షాటన చేస్తున్నారన్న మాట నుత్సాహపరిచరాదు. అఖండమైన ప్రకటన, ప్రబలయిన పలుకుబడి, స్తోమతులు అమరివుండే బెంగాలు సమస్యవల్ల ఆంధ్ర కేరళ క్షామనిధులకు తగిన సహాయం జరుగకపోవచ్చు. అలాంటిది సంభవిస్తే మాత్రం చాలా దురదృష్టమే' అని దేశభక్తుని విజ్ఞప్తిని బలపరుస్తూ ఇండియన్ సోషల్ రిఫార్మర్ పత్రిక వ్రాస్తున్నది. శ్రీ ఏ. వి. థక్కరుగారు పూడా వెంకటప్పయ్యపంతులుగారికి వ్రాసిన లేఖలో బొంబాయినగరంలోని సంపన్నులు రాయలసీమ ప్రజలను మరవరాదని హెచ్చరించారు. కేవలం ప్రభుత్వంవారి క్షామనివారణ ప్రయత్నాలవల్లనే రాయలసీమ ప్రజలు గట్టెక్కగలరన్న ఆశ లేదు. అధికారేతర సహాయం ఇతోధికంగా జరిగినప్పుడే బాధితులైన స్త్రీ పురుషులకు అన్నవస్త్రాలు లభించటానికి ఆధారంఏర్పడగలదు. అందుచేత, రాయలసీమ సోదరుల కష్టాలు గట్టెక్కేవరకు మనదీక్ష ఎంతమాత్రం సడలకూడదు. అవ్యవధిగా ఏర్పాటుచేయడంవల్ల ఆంధ్రమహాసభవారి పర్యటనలో రాయలసీమనిధి పూర్తిగా వసూలు కాకపోయి యుండవచ్చు. దేశభక్త వెంకటప్పయ్య పంతులుగారి వలెనే కాంగ్రెసువారు గానీ, కాంగ్రెసేతరులుగానీ, ఆంధ్రదేశంలో వున్న శాసనసభ్యులు యావన్మందీ ఈ పుణ్యకార్యంలో నడుము గట్టి పని చేయడం అవశ్యకర్తవ్యం.

ఇటలీరాజు ఇటలీలోనే ఉన్నాడు

దక్షిణఇటలీలో ప్రభుత్వం సాగించుచున్నాడు

బ్రిండిసీ, సెప్టెంబరు 26:— ఇటలీరాజైన విక్టరు ఎమ్మాన్యుయల్ గారును, యువరాజైన అంబర్టోరాకుమారునును, మార్షలు బడోగ్లియోగారును ఇటాలీలోని ఒక పట్టణములో ప్రభుత్వపీఠము నేర్పాటుచేసికొని ఒక మాసమునుండియు అచట ఉన్నారు. నేపిల్సువంటి పెద్దనగరము నొకదానిని మిత్రమండలి వశపరచుకుంటే అచటకు యీ ప్రభుత్వపీఠం మార్చబడును. అటుపైన సందర్భములు అనుకూలించినయెడల రోమునగరమునకే తిరిగి ప్రభుత్వస్థానము మార్చబడును.

బ్రిటను యుద్ధ వార్షికోత్సవము

భారతీయసైనికులకు పతాకములు

లండను, సెప్టెంబరు 26:— బ్రిటనుమీద జర్మనీ సాగించిన విమాన యుద్ధంలో జర్మనీ బడిసిన అపజయము సంస్మారకముగా ఆదివారంనాడు ఇంగ్లాండు అంతటను తృతీయ వార్షికోత్సవము జరిగెను. పట్టణాలలోను పల్లెలలోను ఊరేగింపులు సైనికప్రదర్శనాలు జరిగెను.

రాజుగారు రాయలువైస్రాయిక ప్రధానాధికారి దుస్తులతోను, రాణిగారు నర్సు దుస్తులతోను, కేంద్రులు ప్రార్థనకుహాజరైరి. విమానాల ఉపద్రవంనుండి బ్రిటనును దేవుడు రక్షించినందుకు క్యాంటర్బరీ బిషప్పు కృతజ్ఞతను దెలిపిరి. ఈ ప్రార్థనసమయమున అమెరికను రాయబారి జాన్ పి నాంటు, చైనా రాయబారి, డా॥ వెల్లింగ్టన్ కూ, వారి పతి సోవియటు రాయబారాధికారులు యితర మిత్రదేశాల పలుప్రభుత్వప్రభృతులు కూడా హాజరైరి.

పతకముల ప్రదానం

రాజుగారు స్వయముగా 4 వ భారతీయ ఘూర్కా సైనికదళమునకు చెందిన సుబేదారులలో బహాదూరు తాపాగారికి విక్టోరియా క్రాస్ పతకమొసగిరి. నలుగురు బ్రిటిషు సైనికులకు యితర భారతీయసైనికులకు కూడా పతకములు బహూకరింపబడెను. ఇండియా హైకమిషనరు సర్ సామ్యూల్ రంగనాథన్ గారు 4 వ భారతీయదళము సైనికులయొక్క స్నేహితులు అ హాజరైయుండిరి.

న్యూగినీయుద్ధం:

ఫిన్స్షహాఫెనుకు నమీపంలో మిత్రసేనలు

న్యూగినీ, సెప్టెంబరు 27:— న్యూగినీలో ఆస్ట్రేలియనుసేన లాయినంకి ఉత్తరంగా హనిమ్ రేవుకరకు పోయినదనగా ఫిన్స్షహాఫెను రేవుకన్నా లాయికిన్నీ మధ్యగానున్న ప్రదేశానికి చేరింది. ఫిన్స్షహాఫెను రేవులో జపానువారికి సప్లయి కిపోలుకలవు, ఫిన్స్షహాఫెను రేవుకు ముప్పావు కి మైలుదూరంలో రప్యా ఆస్ట్రేలియన సేవలు చేరియున్నవి. ఆస్ట్రేలియను సేనలు మీమానదినిదాటి, ఫిన్స్షహాఫెనుకు 2 ఫర్లాంగుల దూరంలో ఉన్న లాంగియానుకు మీదకు పోనున్నది. బూమానది దక్షిణతీరమందు జపానుసేన కలదు. ఇది ఫిన్స్షహాఫెనుకు సుప్పాతికమైన దూరంలో ఉన్నది.

విమాన యుద్ధం

39 శత్రువిమానాలతో మన విమానాల పోరాడెను. ఆ శత్రువిమానాలు ఆస్ట్రేలియనుసేనలమీదకు రాలేక త్రోసివేసే కొద్దు బాంబులను పడవేసిపోయెను. రెండు శత్రువిమానాలు పడగొట్టబడెను. మనవి కూడా 2 విమానాలు నష్టమైనవి.

శత్రునావ నష్టం

2 వేల టన్నుల శత్రునావ (సరకుల నావ) కామీంగుప్రాంతంలో మిత్రవిమానాల బాంబు ప్రయోగంవల్ల మునిచివేయబడెను.

రష్యాకోస్తాలో దిగిన అమెరికను విమానాలు

న్యూయార్కు, సెప్టెంబరు 25:— జపానుకు ఉత్తరంగా ఉన్న కురైల్ దీవులమీద సెప్టెంబరు 12 తేదీన 18 అమెరికను బాంబువిమానాలు దాడివెడలెను. వానిలో 8 విమానాలు పడగొట్టబడెనని జపానుప్రభుత్వము అప్పుడు ప్రకటించెను. కాని, ఆ సమీపంలో రష్యాకు చెందిన సైబీరియా కోస్తాలోని కామాట్కా ద్వీపకల్పంలో 7 అమెరికను విమానాలు సెప్టెంబరు 12 తేదిని దిగెనని రష్యాలోని టోక్యోకు రేడియోలో ప్రకటింపబడెను.

చైనాయుద్ధం:

నాంచాంగు వద్ద చైనాసేనల దాడి

చుంకింగ్, సెప్టెంబరు 26:— కియాంగ్సీరాష్ట్ర ముఖ్యపట్టణమగు నాంచాంగుకు సమీపముగా చైనాసేనలు కొత్తగా దాడి ప్రారంభించెనని యీరాత్రి వెలువడిన చైనా యుద్ధకార్యాలయ ప్రకటన తెలుపుచున్నది. జపానువారికి ఎక్కువగా సైనికులు నష్టమైరి.

ఉత్తర కియాంగ్సీలో అ చే యీ వద్ద జపానుసేనల దాడిని చైనాసేనలు తిరుగగొట్టెను. క్వాంగ్సీముఖ్యపట్టణమైన క్వలిన్ మీదికి యీవారోజ పానువిమానాలువచ్చి వేగుజాచివెళ్లెను.

మూడుటన్నుల వజ్రాల రవాణా

జోహాన్నెస్బర్గు, సెప్టెంబరు 26:— 35 లక్షల పౌనులకు పైగా విలువగల కోటిన్నర కారట్లు వజ్రాలు సుమారు 3 టన్నుల తూకముగలవి కెనడాకు రవాణా చేయబడెను.

యుద్ధానంతరం జాతీయ ప్రభుత్వం

వింగుకమాండరు ఫెర్రిసు అభిప్రాయాలు

మదరాసు, సెప్టెంబరు 27:— "జాతీయప్రభుత్వమే ఇండియాలో నెలకొల్పబడవలెనని కోరుచున్నాను. కాని ప్రస్తుతం ప్రాణోపద్రవకరమగు యుద్ధంలో నిమగ్నమయియున్నందున, అది వెంటనే సాధ్యపడదు. యుద్ధానంతరం సాధ్యమయినంత త్వరలో, ఇండియాలో అన్ని పార్టీలవారు కలసి ఏకీభవించి జాతీయ ప్రభుత్వం స్థాపించుకొనుటకు ఎట్టి ఆక్షేపణయుండరాదు. రక్షణలు, మైనారిటీలు లేమి యుండరాదు. భారతీయులు ఏకీభవించలేకున్నచో బ్రిటిషు ప్రభుత్వంవారు ఎవార్డుయివ్వాలి. అది కనీసం 10 సం॥ల వరకు అమలునందుండవలెను". అని శ్రీవింగు కమాండరు గ్రాంటు ఫెర్రిసు ఎం. పి. గారు నేడు పత్రికా ప్రతినిధులతో ప్రసంగించుచు తెలిపిరి.

జాతీయ ప్రభుత్వమనగా మీ నిర్వచనమేమని యడుగగా, భారత దేశాన్ని భారతీయులే పరిపాలించుకొనుట యనిరి.

అట్టి జాతీయప్రభుత్వం యిపుడే నెలకొల్పినచో యుద్ధకృషికి రొక్కువతో డ్పాటు యుండదాయని ప్రశ్నింప, యుద్ధకృషి యిపుడే చాల సంతృప్తికరంగా సుందని తమ అభిప్రాయం తెలిపిరి. "నాయకులు జెయిలులోనున్నను, రాష్ట్రములందు ప్రజాప్రభుత్వాలు లేకున్నను యుద్ధకృషికి ఇండియాలో ఎటువంటి లోటులేదనిరి. బర్మాపై దాడికి ఇండియాలో సత్వర జాతీయప్రభుత్వ స్థాపనము ఎక్కువ తోడ్పడదాయని ప్రశ్నింప "ఇండియా నేనాధిపతికి అట్టి మార్పు అవసరమని తోచిన ఆ ప్రకారం వైస్రాయికి సలహా చేయగలడు. అట్టిమార్పు అవసరం లేకుండానే దాడి కొనసాగుచున్నది" అనిరి.

క్రిప్సుసూచనలు నిరాకరింపబడుట ఇండియాకు విపాదకరమనియు, తిరిగి ఆ సూచనల ననుసరించియే భారతీయసమస్య పరిష్కరించుట మంచిదనియు సూచించిరి.

తాము ప్రస్తుతం యుద్ధానంతర పుస్థితిని గూర్చి యోచించుచు, భారతీయ సమస్యలను భావిదృష్టితో పరిశీలించుచున్నామనియు, అందుచే నాయకుల విడుదల గూర్చిగాని పాకిస్తానం గూర్చిగాని ఎట్టి ప్రశ్నలకు సమాధానం చెప్పనొల్లననియు ఫెర్రిసుగారు నుడివిరి.

శని ఆదివారాలందు పేరుపడ్డగ్రామాలు కొన్ని దర్శించితిననియు, గ్రామస్తులు ఎవరి జీవితంగూర్చి వారు ప్రశ్నలాడుటే గాని, వారికి రాజకీయార్థం కావనియు, గాంధి నెరుగుదురాయని తానడుగ తెలుసుననిరి కాని ఎక్కడ ఏవిధంగా తమకు గాంధి సహాయం చేస్తున్నాడో వారికి తెలియదనియు ఫెర్రిసుగారనిరి. విద్యఎక్కువగ అందరికి వ్యాపించినగాని ప్రజలలో రాజకీయ జ్ఞానం ఎక్కువకాదనిరి.

గ్రామస్తులకు వైస్రాయి ఎవరో తెలుసునా యని మా ప్రతినిధి ప్రశ్నింప అదియు వారికి తెలియదనిరి.

విద్యలేదను కారణమున స్వపరిపాలన కనర్హులనుట భావ్యమా, ఆ కారణమే చెప్పి జపాను చీనాపైదండెత్తుటను సమర్థింపగలమాయని ప్రశ్నింప జపానుతో సామ్యం పెట్టుకోవద్దనియు, ఆ విషయం యిపుడు చర్చింపదగ్గదికాదనియు ఫెర్రిసుగారనిరి.

ఫెర్రిసుగారు నేడు కర్నూలు రీడుగారు, ఎన్. శివరాజు దంపతులు, మదరాసు మెయిలు సంపాదకులు హాల్సు గార్లను చూచిరి. నిన్న కె. భావ్యంగారిని చూచిరి.

కార్సికా యుద్ధం

బ్రాస్టియా ఫ్రెంచిసేనల వశమైనది

ఆల్జీర్సు, సెప్టెంబరు 26:— కార్సికా దీవిలో ఓల్టెట్టాయున్నూ వాలీటాలీయున్నూ ఫ్రెంచిసేనల వశమైనది.

సెయింటు ఫ్లోరెంటునుంచి నాంజా నుంచి బాస్టియాకు పోయే రస్తాలు కూడా మన మిత్రసేనల స్వాధీనమైనవి.

బాస్టియా పట్టుకోబడెను

బాస్టియా రేవుకు ఫ్రెంచిసేనలు ఆక్రమించెనని ఆల్జీర్సు రేడియో ప్రకటించెను. జర్మనులు అచటినుండి పారిపోయిరి.

లండను, సెప్టెంబరు 26:— కార్సికా దీవిలోని బాస్టియాను మిత్రసేన లాక్రమించెనని ఆల్జీర్సు రేడియో చెప్పినది. "ఫ్రెంచిసేనలు, దేశభక్తులతో కలసి కార్సికాలో ఈశాన్యాన నొక్కి వేయబడిన జర్మనులపై పత్తిడిని హెచ్చించుచున్నారు. సెంటు ఫ్లోరెంటుకు తూర్పున జరిగిన బలమగు సంఘర్షణలో జర్మనులను వెనకకు నెట్టివేశారు. మిత్రబాంబర్లు, నౌకలు జర్మను ఉపసంహరణకు ఉపద్రవమై పోయినవి.

క్షామబాధితుల సహాయార్థం

మద్రాసులో టెన్నిసుఆటల ప్రదర్శనం

మదరాసు, సెప్టెంబరు 27:— రాయలసీమ కేరళము బెంగాలు క్షామబాధితుల సహాయార్థం రేపు 28 వ తేదీ సాయం 5 గంటలకు తిరువళ్లిక్కేణి విక్టోరియా హాస్టెలు ఆవరణలో టెన్నిసు ఆటల ప్రదర్శనము జరుగును. (1) వింగ్ కమాండరుయల్ సాఫి (డేవిస్ కప్ ఆటకాడు, (2) ఇ॥ అల్లా (3) శ్రీ మిశ్రా, (సింగు ఆటకాండ్రు) (4) యన్. కృష్ణస్వామి, (5) ఆర్. డబ్ల్యూ. మోసస్ గార్లు ప్రదర్శనపోటీలలో పాల్గొందురు.

డిటిమ్యాల అవస్థలు

కె. భావ్యంఆయ్యంగారు, యిటీవల వేలూరు జెయిలునుండి విడుదలయిన వారు నిన్న సాయంకాలము రంగస్వామయ్యంగారి హాలులో రాజకీయ ఖయిదీల సౌకర్యాలను గూర్చి ఉపన్యసించుచు, ఖయిదీలను యిండ్లకు చాల దూరపు స్థలాలలో నుంచినందున, బంధువులు చూడవచ్చుటకు సౌకర్యముసంగినను నిరుపయోగ మయినదనిరి. ఖయిదీల బంధువులకు ప్రభుత్వమువారు రైలుప్యాసులు యివ్వవలెననిరి. కేవలము ఆరోగ్యము గూర్చి, యింటి భోగట్టాలే కాక యితర వ్యవహారాలు మాట్లాడుకొనుటకు అవకాశ మివ్వవలెను. యువకులగు ఖయిదీలకును ప్రభుత్వమువారికి వలెనే గౌరవాభిమానాలు గలవు. కావున వారు ఒడంబడికే యిచ్చి విడుదలగుటకు యిష్టపడరు. కాంగ్రెసు వారు బొత్తిగ సత్ప్రవర్తనకు పూచీకత్తు యివ్వడం అసంభవం, వారి రెపుడైన దుష్ప్రవర్తనులని రుజువయితే గదా, యిపుడు పూచీకత్తు యివ్వడానికి. కనుక ప్రభుత్వంవారు తమ అభిప్రాయం మార్చుకొని, డిటినూలను మరతులు లేకుండ విడుచుట మంచిది భావ్యంగారు సూచించిరి.

రాకపోకలు

సర్ యం. వెంకటసుబ్బరావుగారు వారి సతీమణి నిన్న రాత్రి తెనుగూరుకు శ్రీ టి. ఏ. రామలింగంచెట్టియారుగారు కొయంబత్తూరుకు వెళ్ళిరి.

ఉద్యోగుల మార్పు

సి. ఒ. కూరీగారు, రెవెన్యూ బోర్డు జాయింటు కార్యదర్శి మదనపల్లి సబు కలెక్టరుగ నియమింపబడిరి.

యన్. జె. జోసెపుగారు సెలవు నుండి రాగానే బెజవాడ నూపరింటెండింగు ఇంజనీరుగ నియమింపబడిరి.

డా॥ యం. పార్థసారథిగారు చిత్తూరు జిల్లా ఆరోగ్యశాఖాధికారిగ నియమింపబడిరి.

ఎన్. పెరుమాలరావు నాయుడుగారు, డిస్ట్రికలక్టరు 4 నెలలు సెలవోసంగబడిరి.

క్రొత్త అడ్వొకేట్లు

ఆక్టింగు ప్రధాన న్యాయమూర్తి మ్యాకెట్, న్యా॥ కృష్ణస్వామయ్యంగార్లు నేడు క్రింది వార్లను మదరాసు హైకోర్టు అడ్వొకేట్లుగ చేర్చుకొనిరి:— శ్రీయుతులు ఎ. ప్రకాశరావు, జి. వెంకట బ్రహ్మయ్య గారలు.

అన్నపూర్ణదేవి వార్షికోత్సవం

శ్రీ॥ శ్రీ॥ మాగంటి అన్నపూర్ణాదేవి 16 వ స్మారక దినోత్సవము అక్టోబరు 9 వ తేదీ నేడియు లెల్లరు జరుపవలసినదిగా కోరుచు వల్లభనేని సీతా మహాలక్ష్మమ్మ, మనపాకం కమలమ్మ, జాస్తి సీతా మహాలక్ష్మమ్మ, ద్రోణంరాజు లక్ష్మీబాయమ్మ, గుమ్మిడిదల దుర్గాబాయమ్మ, ముల్పూరు చుక్కమ్మ గార్లు ఒక విజ్ఞప్తి గావించుచున్నారు.

శ్రీ జి. హనుమారెడ్డిగారు

శ్రీ గండనరపు హనుమారెడ్డిగారు నిన్న మద్రాసు వచ్చారు. జనరల్ ఆస్పత్రిలో పేషంటుగ చికిత్స పొందుతున్నారు.

పాము కరచెను

తిరువళ్లిక్కేణి వీరప్ వీధిలో మూడాయను 22 యేండ్లవాడు ఒకచెట్టు ఎక్కగా పాము కరచెను. ఆతడు చికిత్సకుగాను యీ నాళ ఉదయము రాయపేట ఆసుపత్రిలో చేర్చబడెను.

మిలిటరీ లారీ తగులుటవల్ల ప్రమాదం

మదరాసుకు నాలుగుమైళ్ల దూరములో పూనమల్లి హైరోడునందు వీరరాఘవులు అను 10 యేండ్ల బాలునికి నిన్నరాత్రి మిలిటరీ లారీ తగిలి గాయపడెను. ఆ బాలుడు జనరలు ఆసుపత్రిలో చేర్చబడి ఆపాయస్థితిలో నున్నాడు.

కలకత్తాలో స్వతశ్చలన టెలిఫోను

కలకత్తా, సెప్టెంబరు 26:— కలకత్తాలో స్వతశ్చలన టెలిఫోను యంత్రపద్ధతిని ఏర్పాటుచేయుటకు ప్రభుత్వం నిశ్చయించి అందుకు కావలసిన యంత్రసామగ్రిని రప్పించుట కిదివరకే ఆర్డరు పెట్టియున్నట్లు బెంగాలు జాతీయ వాణిజ్య సంఘానికి తెలుపబడెను.

క్షామనిధి

ఆంధ్రపత్రికా కార్యాలయానికి వచ్చిన విరాళాల వివరం

మద్రాసు, సెప్టెంబరు 27:—

నేడు అందిన మొత్తములు

నెల్లూరుజిల్లా కుట్లూరుగ్రామం నివాసులు అడపా వెంకట సుబ్బయ్య, కంబాల గురుమూర్తిశెట్టిగార్ల ద్వారా	రు. 8-6-0
రాజమహేంద్రవరం నివాసులు శ్రీ అరవట్ల ఆదినారాయణమూర్తిగారి ద్వారా:—	
శ్రీ అవసరాల రామరావుపంతులుగారు	రు. 58-0-0
సోదరి కామమ్మగారు	రు. 25-0-0
బులుసు పాపయ్య శాస్త్రిగారు	రు. 10-0-0
పోతా వీరభద్రయ్య	రు. 10-0-0
మండవిల్లి వెంకన్న సన్సు వారు	రు. 10-0-0
చిల్లర మొత్తాలు	రు. 5-0-0
భోగడ నివాసులైన మొత్తం	రు. 16,693-14-3
వెరసి	రు. 16,820-4-3

మద్రాసు హాండ్లూమ్ వీవర్సు ప్రొవిన్షియల్ కో-ఆపరేటివ్ సొసైటీ, లిమిటెడ్.

దౌకధరలకు చేతి స్టాండర్డు గుడ్డలు తయారుచేయుటకై మద్రాసు హాండ్లూమ్ నేతగాళ్ల కో-ఆపరేటివ్ సొసైటీవారు రాష్ట్రాంతటను 25,000 మగ్గములు నెలకొల్పియున్నారు. ఈ సొసైటీవారి గుడ్డలు, ముఖ్యముగా చీరెలు, ధోవతులు అందమునకును, గట్టిదనమునకును పేరుపొందినవి. ప్రతి జిల్లా ముఖ్యపట్టణములోను, మద్రాసులో అనేక నోట్లను వీరిదుకాణము లున్నవి. కూటికి, గుడ్డకు కరవైన ఈ రోజులలో ఈ సొసైటీవారు చేసేతి మగ్గములవలన నాణ్యమైన బట్టలను సరసమగు ధరలకు సప్లయిచేయుటయే గాక కనీసము 25000 మంది పనివారలకు జీవనాధారము కల్పించియున్నారు. కావున ఈగుడ్డలు సర్వజనాదరణపాందదగియున్నవి. ఈ సొసైటీవారి ప్రకటన ఈ పత్రికలో స్థలాంతరమున ప్రచురింపబడియున్నది.

కావలెను

టెక్నికల్ ట్రెయినింగు సెంటరులో ఫిట్టర్లకు, మిస్త్రీ ఇన్స్ట్రక్టరుగా పని చేయుటకు, తెలుగు మాతృభాషగా గలిగి, యోగ్యతలుగల అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. జీతము రు. 70-10-120. వివరములకు:— రి వరెండు జి. సమ్మద్ ఫీల్డు హౌస్, సూపరింటెండెంటు, యు. యల్. సి. యం. ఇండస్ట్రియల్ స్కూలు, గుంటూరు.

వేలం నోటీసు

విజయనగరం యెస్టేటు చీపురుపల్లి

తాణాస్థలం తాణాల యీదిగువ నుదహరించిన గ్రామాదులలోని బంజరుభూములు మెట్టసాగుకు అందుల సాగుహక్కు నజరానాకు చీపురుపల్లి మకాంలో 2-10-43 తేదీని తాణస్థలం మకాంలో 4-10-43 తేదీని బహిరంగంగా వేలం వేయబడును. కావలసిన రోగట్టాకు శ్రీయెస్టేటు కలక్టరువారికి లేక తాణా అమీనుగారికిగాని వ్రాయవలెను.

చీపురుపల్లి తాణా

		యం.	సెం.
1) పాతకుంకాం	...	49	21

రణస్థలం తాణా

		యం.	సెం.
(1) తెప్పలవల్స	...	46	09
(2) కోటిపాలెం	...	37	83
3) లావేరు	...	56	37
(4) ఆర్తమూరు	...	67	75
(5) మరువాడ	...	88	56

(సం) కె. ఎన్. అవంతరామన్, ఐ.సి.ఎస్., ఎస్టేటు కలక్టరు.

ఆంధ్ర ఆయుర్వేద ఫార్మసీ లి॥

డా॥ ఆచంట లక్ష్మీపతి, బి.ఎ ఎం బి.సి.ఎం. భిషగ్రత్నగారిచే స్థాపింపబడినది

శాస్త్రీయమైన ఔషధములక

లకోటా ప్రశ్నలు

5 ప్రశ్నలు వ్రాసి కవరులో యుంచి సీల్డుచేసి పంపిన దేవీమహిమచే ఫలితములు వ్రాసి మీసీల్డ కవరుసహా పంపుటకు రు1/12/- సంకీర ఫలితం నెలవారీ రు 2.
పండిత నేమాని సోమేశంశర్మ, కాకినాడ.

కావలెను

సిగరెట్ల యేజన్సీ

గొప్పరకము సిగరెట్లు, గొట్టం పొగాకుకు ప్రతి పట్టణములోను యేజంట్లు కావలెను. ఏజన్సీషరతులు ఉచితంగా పంపబడును. సిగరెట్ల శాంపిల్సుకు పోస్టేజికి ప్యాకింగుకు. 9 annలు పంపుడు. వీ. పి. పి. గా పంపబడవు. B (2-82)

FEDERAL (INDIA) CIGARETTES MANUFACTURING CO.
P. B. 330, LAHORE.

తపనాషి (క్వినోఫేజి) అనేక మంది సివిల్ సర్జనులచేతను ఐ. ఎం. ఎస్. ఆఫీసర్లచేతను నెత్తురు పరీక్ష చేయబడిన తరువాత అన్నిరకముల మలేరియాజ్వరములకు 'క్వినైను' బదులుగా వాడవచ్చునని రుజువు కాబడియున్నది.
శర్మన్ మెడికల్ హౌస్, లుధియానా
SHARMAN MEDICAL HOUSE, LUDHIANA. (Pb.)

ఇండియన్ బ్యాంకు లిమిటెడ్

హెడ్డాఫీసు:-ఇండియన్ బ్యాంక్ బిల్డింగ్సు నార్తు టీచిరోడు-మద్రాసు.
లోకల్ ఆఫీసులు: ఎస్ప్లనేడ్, మౌంటు రోడు, ట్రిప్లికేన్, మైలాపూరు, త్యాగరాయ నగరు, పురసవాకం.
మద్రాసు ప్రెసిడెన్సీలో అన్ని ముఖ్య మైనచోట్లను బొంబాయిలోను బ్రాంచీలు సబ్ ఆఫీసులు కలవు.
అనుమతిపొందిన మూలధనము రు. ఒకకోటి
యిన్యూచేయబడి చందాచేయ బడిన మూలధనము రు. 60,00,000
చెల్లించిన మూలధనము (30-6-43) రు. 27,57,380
రిజర్వు వగైరా నిధులు రు. 28,01,800
మొత్తం రాబడులు రు. 8 కోట్లకు పైగా
సేవింగ్సు బ్యాంక్ అకౌంట్లు రు 5/- ల నుండి పైగా తీసికొనబడును. దినవారీ నిలవ మీద వడ్డీ సాలుకు 2½% చొ॥ న యివ్వబడును.
ఎస్. గోపాలఅయ్యర్, కార్యదర్శి.

నియో-వరోల్

శరీరాన్ని, నరాలను బలపరచును. ఆకలి హెచ్చించి తేకరం వృద్ధిపరచును. శరీరంలో బలమిస్తు, ఖనిజాలలోటును పూర్తిచేయు టానిక్కు. బలహీనాన్ని త్వరలో అంతమొందించి, రోగికి మునుపటి కంగా, వెంటనే, మార్పును కలుగజేసి, హైర్యాన్ని చేకూర్చును. (1)
RAYMANN LABORATORIES, Post Box No. 12210, Calcutta.
సోలిడిస్ట్రిబ్యూటర్లు: లివరైట్సు కంపెనీ, తణుకు, పశ్చిమగోదావరి జిల్లా.

యానాదు వేలకొలది ఈవిధముగా చెప్పుచున్నారు

నా చిన్నతనంలో లలి అనాయకరమైన బల్లవ్యాధి (లీవర్ వ్యాధి) కలిగినప్పుడు దానినుండి నన్ను కాపాడ గలిగినది భగవంతుని మాయ తప్ప మరొకటి లేదను బద్ధితిదాక వచ్చినది, అనమయో జ్వరాలు లివర్ క్యూర్, ఆమాయపరి లభించి నన్ను రక్షించినది. నేను బ్రతికా వంట అదేకారణము.
పేరుగాంచిన డాక్టర్లచే శిశువులకు కడుపులో కలుగుబల్ల వ్యాధులకు, తత్సంబంధమగు రుగ్మతలకు 'ఉత్కృష్టమైన మందుగా' పొగడబడినది.
లివర్ క్యూర్
అన్నిచోట్ల అమ్మబడును.
జమిళ వెంకటరమణయ్య & సన్స్,
మైలాపూరు, మద్రాసు.
సబ్ ఆఫీసు: కుంభకోణం.
బ్రాంచీలు:- కలకత్తా, బొంబాయి, బెంగుళూరు, తిరుచినాపల్లి, లక్నో, విజయనగరం.

కడప జిల్లాలో ఆహారపరిస్థితులు

ధాన్యంసప్లయి విషయమై కలెక్టరు ఏర్పాటులు

(మా విలేఖరులవద్దనుండి)

కడప, సెప్టెంబరు 24:—

జమ్మలమడుగులో ప్రజాసామాన్యమునకు ఆహారధాన్యములు చిక్కుట చాల కష్టముగా ఉన్నదని ఇటీవల శ్రీ టి. పుల్లారెడ్డి, బి. ఎ. బి. ఎల్., అడ్వకేటుగారి అధ్యక్షతక్రింద జరిగిన బహిరంగసభలో తీర్మానం చేయబడెను. దీని ఫలితముగా కడపజిల్లా కలెక్టరుగారైన డబ్ల్యు. హెచ్. మిచ్చల్ గారు నెలకు రు 25 లక్షల్తక్కువ ఆదాయమున్నవారికిని, కూలిపనులవల్లను, నేతపనులవల్లను జీవించువారలకు కూపన్ల మూలముగా ఆహారధాన్యములు, లండన్ మిషన్ సొసైటీకిచేరిన ఆంధ్రోనీగారి తవిషక్రింద సప్లయి చేయులాగున జమ్మలమడుగు మెజిస్ట్రేటు డివిజనల్ ఆఫీసరుగారికి ఉత్తరవు చేసినట్లున్నూ ఆ ఉత్తరవు వెంటనే అమలులోనికి వచ్చునని ఈదినము "ఆంధ్రపత్రిక" విలేఖరితో కలెక్టరుగారు తెలిపిరి. జొన్నలు ప్రజలకు అందుబాటులో నుండుటకై పులివెందలతాలూకా సింహాద్రిపురం గ్రామమునుండి జొన్నలు జమ్మలమడుగుకు పంపుటకు ఏర్పాటులు గావించియున్నామనిరూడ జిల్లాకలెక్టరుగారు తెలిపిరి.

అనంతపురమునకు కూలీలవలస నిరోధం

జమ్మలమడుగు, పులివెందల తాలూకాలోని ప్రజలకు పనులు లేనందున అనంతపురం జిల్లాలో జరుగుచున్న కటువుపనులలో చేరుటకై 1200 మంది వ్యవసాయకూలీలు పోయినుండిరి. అట్టి వారికి ఈ జిల్లాలో పనులు గల్పించుటకై జమ్మలమడుగు, పులివెందల తాలూకాలోనే కటువు పనులు ఈ నెల 6 20 తేదీలలో ప్రారంభించనందున అనంతపురముజిల్లాకు పోయిన కూలివారెల్లరు మరలా వచ్చిరని జిల్లాకలెక్టరుగారు తెలిపిరి.

ప్రొద్దుటూరులో రేషనింగు

ప్రొద్దుటూరు టవున్‌లో రేషనింగు విషయమై చర్చించు చూ రేషనింగు ప్రారంభించుటకై వలయులెక్కలన్నియు సిద్ధముగా నున్నవనియు, ప్రభుత్వమువారినుండి ఉత్తరవు రాగానే రేషనింగు ప్రారంభింపబడుననియు జిల్లాకలెక్టరుగారు తెలిపిరి.

కడపకు బియ్యం సప్లయి

కడప టవున్‌లో రేషనింగు విషయమై మాటలాడుచూ, 1500 టన్నుల బియ్యము కడపకు సప్లయిచేయవలెనని ప్రభుత్వమువారిని కోరియున్నట్లును రెవిన్యూబోర్డువారు 200 టన్నుల జొన్నలు మొదలైన ధాన్యము రాజమహేంద్రవరమునుండి సప్లయి చేయుటకు అంగీకరించినట్లును నిన్నటిదినమే ఇ వ్యాగన్‌ల బియ్యము కడపకు వచ్చినట్లును, మిగతబియ్యము త్వరలో వచ్చుటకు ఏర్పాటు చేయవలెనని రైల్వే డి. టి. యస్. గారికి వ్రాసినట్లును జిల్లాకలెక్టరుగారు తెలిపిరి.

కడపలో ప్రారంభింపబడిన రేషనింగు స్కీముకు భంగపాటురాకుండ తాను జాగ్రత్తతో పరిస్థితులను గమనించుచున్నానియు, అవసరము గలిగిన ఈ జిల్లాలో వ్యాపారస్తులు దాచియుంచిన ధాన్యమును స్వాధీనము చేసుకొనుటకు ఎంతమాత్రము వెనుతీయననియు జిల్లాకలెక్టరుగారు తెలిపిరి

మడకశిరా తాలూకాలో క్షామకేంద్రముల స్థాపన

హిందూపురం, సెప్టెంబరు 22:—

మడకశిరా తాలూకాలో క్షామపరిస్థితులు పుట్టిల్ల ప్రభుత్వమువారు అమరాపురము అగళి సర్కిలులో ఈ నెల 22 వ తేదీ నుండి కోడ్లుపేయించను క్షామకేంద్రాలను నెలకొల్పినారు.

గుంటూరు ఋణ పరిష్కారపు బోర్డు

గుంటూరు, సెప్టెంబరు 25:—

గుంటూరు ఋణ పరిష్కారపు బోర్డుకు ఈ క్రింది సభ్యులు నియమించ బడినారని నిన్ననే మద్రాసు ప్రభుత్వమునుండి ఉత్తరవు వచ్చినది.

(1) గుంటూరు రెవెన్యూ డివిజనల్ ఆఫీసరు.

(2) శ్రీయుత బాబు, గోవిందరావు, హిందూ కళాశాల ఉపన్యాసకులు.

(3) శ్రీయుత ఏ. శ్రీపతిరావునాయుడు, అడ్వకేటు.

నిడుబ్రోలునుండి బియ్యం ఎగుమతి

నిడుబ్రోలు, సెప్టెంబరు 25:—

యిచ్చటనుంచి 1800 ఇంపీరియల్ మణుగుల బియ్యం మలబారు ప్రాంతములకు పంపబడెను.

తెనాలిలో యెఱువుల ధరల కంట్రోలు

తెనాలి, సెప్టెంబరు 22:—

తెనాలిలో పేరుకనగపిండి, పప్పిండి పు 1 కి రు 24 ల చొప్పున కంట్రోలుధరకు అమ్మవలసినదిగా ప్రభుత్వంవారు ఆర్డరును జారీచేసిరి.

మదనపల్లిలో ధాన్యం నిలవ స్వాధీనం

ధాన్యానికై పరిసరగ్రామాల ప్రజల ఇబ్బందులు

(మా విలేఖరులవద్దనుండి)

మదనపల్లి, సెప్టెంబరు 26:—

ఇటీవల మదనపల్లి తహసీల్‌దారు నిలవచేయబడిన ధాన్యమును సోదాలుచేసి, రెండు మిల్లులలోను కొంతమంది వర్తకులవద్దన ఉండిన 286 బస్తాల పప్పును, 148½ బస్తాల బియ్యమును, 9 బస్తాల ఉప్పుడుబియ్యమును, 64 బస్తాల రాగులును స్వాధీనపరచుకొనియుండిరి. కలెక్టరుగారి ఉత్తర్వుపై ఆ ధాన్యము సరియైన మార్కెటుధరలకు కోఆపరేటివ్ స్టోర్సువారికి అమ్మబడెను ధాన్యము అమ్మకానికి లైసెన్సుపొందిన కోఆ. డిపోలద్వారా వీటి అమ్మకము జరుగుచుండి.

పరిసరగ్రామాలవారి ఇబ్బందులు

రెవిన్యూబోర్డుమెంబరు ఇ. సి. వుడ్ గారు ఇటీవల యిచ్చటికి వచ్చియుండిన సందర్భములో ఈ నగరానికి చుట్టుపక్కలయున్న పల్లెటూర్లవారికి ధాన్యం అమ్మకము చేయుపోవడముచే ఏర్పడు ఇబ్బందులను గూర్చి ఇవివరించినట్లు తెలియబడెను. తత్ఫలితముగ పల్లెటూరివారుహడ పట్టణవాసులతోపాటు రేషనింగ్ ధానములో చేర్చబడుదురనియు, వారచ ఎకు రెండురోజులు పల్లెవాసులకు ధాన్యం అమ్ముటకు కలెక్టరుగారు ఉత్తర్వుచేసినారు

చిత్తూరు సబ్ డిప్యూటీ రిజిస్ట్రారుగారు, కురబలకోట, చిన్నతిప్ప సముద్రము, తంబళ్లపల్లి గ్రామాలలో డిపోలను పెట్టుటకై ఏర్పాటులు చేసియున్నారు.

గోళ్లవల్లి గ్రామస్థుల అవస్థలు

మదనపల్లి తాలూకా గోళ్లపల్లి గ్రామములో ఆహార ధాన్యం లభించక ప్రజలు చాల యిబ్బంది పడుచున్నారని, బీదజనం ధాన్యం తెచ్చుకోవడానికి సైతముడబ్బులేక కష్టపడు చున్నారనీ, కొనదలచుకున్నవారు సుమారు 8 మైళ్ల దూరములో ఉన్న పుట్టుగ్రామానికి పోవలసివచ్చుందనీ, బీదల కోసమైన కరువు పనులు కల్పించవలెనని, గోళ్లపల్లి గ్రామస్థులు ఒక మహజర్ తయారుచేసి కలెక్టరుగారికి పంపుకొని యున్నారు.

హిందూపూరులో చేతికాకితం పరిశ్రమ

రాయలసీమ గ్రాంటు వినియోగం

హిందూపురం, సెప్టెంబరు 23:—

ఆంధ్రమహాసభ తరపున సర్ విజయరాగారు ప్రారంభించిన "క్షామ నివారణనిధి" నుండి ఈ తాలూకాలోని బీదప్రజల క్షామ నివారణార్థము నాలుగువేల రూపాయల క్షామనివారణ కమిటీవారికి వచ్చియున్నది

ఈ నాలుగు వేలకు తోడు మరి నాలుగు వేలు పేర్ల మూలమున ప్రోగుచేసి ఈ తాలూకాలోని బీదప్రజల క్షామనివారణ నిమిత్తము చేతిపరిశ్రమలను నెలకొల్పవలెనని కమిటీవారు నిశ్చయించారు. ప్రారంభమున "సేవా సుందర"మున చేతికాగిత పరిశ్రమను నెలకొల్పెదరు.

చిత్తూరుజిల్లాలో క్షామనిధి పంపకము

మదనపల్లి, సెప్టెంబరు 26:—

చిత్తూరుజిల్లా ఆంధ్రమహాసభ స్థానీయ సంఘమువారు నేడు టి. యస్. రామకృష్ణారెడ్డి గారి అధ్యక్షతను మదనపల్లిలో సమావేశమై చిత్తూరుజిల్లాకు ప్రత్యేకింపబడిన బద్దరు ఉత్పత్తి మొత్తమును యీక్రింద తెలిపిన ప్రకారము పంపకముచేసిరి.

మదనపల్లి తంతుకారక సంఘమువారికి బద్దరు ఉత్పత్తి చేయుటకై రు. 2000 లును మిగత రు. 1500 లను జిల్లాలో సహకార పద్ధతులపై నెలకొల్పబడిన సంఘములకి ఇచ్చుటకు తీర్మానింపబడెను. వస్త్రములకుగాను నిర్ణయించిన రు. 2000 లకు బియ్యం బస్తాలను వెంటనే పంపుమని మహాసభ కార్యదర్శిగారిని కోరుచు తీర్మానించిరి.

శ్రీ జనమంచి శేషాద్రి శర్మగారి షష్టిపూర్తి

కడప, సెప్టెంబరు 23:—

ఆంధ్రవాల్మీకి కళాప్రపూర్ణ జనమంచి శేషాద్రిశర్మగారి షష్టిపూర్తి ఉత్సవములు అక్టోబరు 10 వ తేదిన కడపలో దివానబహదూరు తాడిమర్రి భుజంగరావుగారి అధ్యక్షతను జరుగును. సన్మాన సంఘమునకు రావుబహదూరు వి. పిచ్చయ్యగారు అధ్యక్షులుగ నున్నారు.

ముత్తరాజు గోపాలరావుగారికి పెరోలు

బెల్లూరు, సెప్టెంబరు 25:—

శ్రీయుత ముత్తరాజు గోపాలరావుగారు బెల్లూరు సెంట్రలు జయిలునుండి 15 రోజులు పెరోల్ మీద నెలాఖరు వచ్చిరి.

కాకినాడలో ఆహార ధాన్యంకై ఇబ్బంది

కంట్రోలుగూర్చి పౌరసభలో వాద ప్రతివాదాలు

(మా విలేఖరులవద్దనుండి)

కాకినాడ, సెప్టెంబరు 23:—

కాకినాడలో ఆహార పరిస్థితి రోజు రోజుకు హీనమవుతూంది. ప్రభుత్వం ధరల నిర్ణయించి సరుకు సరఫరాచేస్తూంది సన్నబియ్యం అసలే కొనడంలేదు. సరకు విడుదల కావడంలేదు. దీనితో ప్రజలు చాలా చిక్కుపడుచున్నారు. ప్రతి కొట్లు దగ్గర అనేకమంది బుట్టలతో బియ్యంకోసం దీర్ఘకాలం నిరీక్షించవలసినదే. ప్రతి వార్డులోను దుకాణములు పెట్టించి ఒక పద్ధతిప్రకారం ప్రజాసరాలను బట్టి ప్రభుత్వమువారు లెక్కలు తయారుచేయించి సరుకు అమ్మాలని నగర ట్రేడ్ యూనియన్ కౌన్సిలు తీర్మానించింది. నగరంలో మిల్లులు తిరగటం లేదు. రేషనింగ్ అవసరంలేదని వర్తకులు ప్రభుత్వముపై ఒత్తిడిచేస్తూన్నారు.

బహిరంగసభ

నిన్న సాయంకాలము గోదావరి ఛాంబర్ ఆఫ్ కామర్సువారి యాజమాన్యములో జిల్లా కలెక్టర్ రావుసాహెబు యస్. రాఘవేంద్రరావుగారి యధ్యక్షతక్రింద అన్నివాన సమాజములో బహిరంగ సభ జరుపబడెను. దివాను బహదూరు కొమ్మిరెడ్డి సూర్యనారాయణమూర్తి, యం. వి. శాస్త్రి, పి. కె. రావు, శ్రీ కాళోశపు వెంకటరావు, వంటు సూర్యారావుగార్లు పన్యాసించిరి. కొందరు కంట్రోలు రద్దుచేయాలనీ, ఒక చోటనుండి మరోచోటకు బియ్యం రవాణా చేసుకొనే పాక్కు షాహుకార్ల కివ్వాలనీ కొందరు చెప్పినారు. మరి కొందరు వెంటనే ప్రభుత్వము రేషనింగు అమలు జరపాలనీ ప్రతి వార్డులోను ఆహార కమిటీ పెట్టి ప్రజల అవసరాలనుబట్టి బియ్యం చవకగా అమ్మించాలనీ, వ్యాపారస్థులవద్దనున్న నిల్వ సరకు బయటకు లాగించాలనీ చెప్పిరి. ధనికులవారే యీ ఆదుర్దాకు కారకులని చెప్పారు.

కలెక్టరుగారు ఎట్టి ఆందోళన పడనక్కరలేదని నాల్గుమాసాలకు సరిపడిన సరకు ఉందనీ, సన్నబియ్యం దొరకడంకష్టమనీ, ఆహార కమిటీలు ఏర్పరచడానికి పాక్కు లేదనీ, ప్రజలు తమ కష్టాలు ఎప్పటికప్పుడు తమకు తెలియజేయాలనీ, సరుకు నిల్వజేసినవారిని పట్టి ఒప్పగించాలనీ హెచ్చరించారు. కావలసినవారికి జొన్నలు, రాగులు తోట్లు మొదలైన ధాన్యాలు 10 శేర్లు, చొప్పున సప్లయిచేస్తామని కలెక్టరుగారు చెప్పిరి.

బళ్ళారిపురపాలకసంఘము

బళ్ళారి, సెప్టెంబరు 23:—

నిన్న బళ్ళారి పురపాలకసంఘ అసాధారణ సమావేశము డి. ఏ. రవూఫ్, ఛైర్మన్ అధ్యక్షతను జరిగెను. ప్రభుత్వమువారినుండి 10,000 రూపాయలు అప్పుగా డియర్ సెస్సు బిలవెన్సుల నిచ్చుటకై తీసికొనుటకు తీర్మానింపబడెను. ప్రమాదమైన వ్యాపారములపై నిషేధించెడివన్నును పూర్వమున్నట్లు సరళపరచుటకు తీర్మానింపబడెను.

ముండ్లూరి గంగప్పగారి సభ్యత్వము పునరుద్ధరింపబడెను. చెరుకూరి భీమప్పచౌదరిగారు ఆసుపత్రి సలహాసంఘమునకు సభ్యులుగా ఎన్నుకొనబడిరి.

హిందూస్థాన్ స్కౌటు తరిఫీదును ప్రాథమికపాఠశాలలో ప్రవేశపెట్టుట కంగీకరింపబడెను. విడుదలైన ఖైదీల సహాయసంఘమునకు రూ. 100 విరాళము మంజూరయ్యెను.

ఉన్నతపాఠశాలలో సాంవత్సరిక ఆటపోటీలను పెట్టుటకు రూ. 200 మంజూరు చేసిరి.

తెనాలి పంచాయతీకోర్టు

తెనాలి, సెప్టెంబరు 23:—

తెనాలి పంచాయతీ కోర్టు ఎన్నికల నిన్నటిరోజున తాలూకా ఆఫీసు ఆవరణలో జరిగినది. ఈ క్రిందివారు పోటీలేకుండా ఎన్నుకోబడిరి. సూర్యదేవర లక్ష్మీనారాయణ చౌదరి, కన్నెగంటి వెంకటరత్నం చౌదరి, కోటి చినవెంకయ్యశ్రేష్ఠి, కాట్రగడ్డ రామయ్యచౌదరి, జెట్టి అమ్మయ్య చౌదరి, నీలం రాఘవయ్య నాయుడు, మద్దిపాటి వెంకటకృష్ణులు, పల్లి ప్రకాశంగార్లు.

సత్తెనపల్లి తా॥ ఆహార మహాసభ

సత్తెనపల్లి, సెప్టెంబరు 24:—

19 వ తేదీన ఈ తాలూకాలో 120 మంది పెద్దలు 20 గ్రామాలనుంచి వచ్చి, తాలూకాలో ఆహార పరిస్థితిని చర్చించి, కార్యక్రమం నిర్వహించుటకు 23 గురు కలసి ఆహార కమిటీని ఎన్నుకున్నారు ఆహార కమిటీలో అన్నిరంగాల అన్నికులాల ప్రతినిధులున్నారు. అధ్యక్షుడు దర్శి లక్ష్మయ్యగారు, కార్యదర్శి మోర్తల అమరారెడ్డిగారు.

ఆంధ్రదేశ వార్తలు

(మా విలేఖరులవద్దనుండి)

కర్నూలుజిల్లాలో ఋణపత్రాల విక్రయం - ఒకసవరణ

కర్నూలు సెప్టెంబరు 25:—

కర్నూలు వర్తకసంఘం కార్యదర్శి పేలాల కొండయ్యగారి రిట్లు వ్రాయుచున్నారు:—

ఈనెల 23 వ తేదీన తమ ప్రచురించి ఆంధ్రపత్రికలో మా పైసంఘవిషయమున, మావిలేఖరి కొన్ని భావవిరుద్ధములగు విషయములు వ్రాసిరి. పైసంఘకార్యదర్శి అగు నేను ధారు ప్రకటించిన విధమున మాట్లాడియుండలేదు.

(1) 34 లక్షలు విలువగల ఋణపత్రములు కొనవలయునని ప్రభుత్వము నిర్ణయించుట "సరియైనపద్ధతి కాదనియు" అని పత్రికలో యున్నది. అందుకు బదులుగా "ప్రభుత్వము నిర్ణయించుట 'ప్రజలకు నిండా ఇబ్బందిగా యుండునని యు" అని చెప్పియుంటిని.

(2) 5 లక్షలు విలువగల ఋణపత్రములు కొనవలయునని కలెక్టరుగారు 'నిర్బంధించుదము' అని పత్రికలో యున్నది. కాని అందుకు బదులుగా కలెక్టరుగారు 'అడగుదము' అని యుండవలయును.

కలెక్టరుగారు మమ్మలను నిర్బంధించి యుండలేదు.

తెనాలిలో హిందూ వితంతువివాహ సహాయక సంఘము

తెనాలి, సెప్టెంబరు 25:—

తెనాలిలో నిన్నటిరోజున శ్రీస్థానం నరసింహారావుపంతులుగారి అధ్యక్షతను పౌరులు సమావేశమై తెనాలిలో తిరిగి హిందూవితంతు శరణాలయమును స్థాపించుటకు తీర్మానించిరి. ఈ క్రిందివారు హిందూ వితంతు వివాహసహాయక సంఘమునకు కార్యవర్గసభ్యులుగా ఎన్నుకోబడిరి. అధ్యక్షులు శ్రీస్థానం నరసింహారావు పంతులు, ఉపాధ్యక్షులు సహకార శిరోమణి శ్రీ గొమ్మూరు కాశీవిశ్వనాథంశ్రేష్ఠి ప్రధాన కార్యదర్శి శ్రీ ఘంటా మల్లెయ్యచౌదరిగార్లు.

శ్రీ॥ శ్రీ॥ డాక్టరు యనమండ్ర రామకుబ్రహ్మణ్యంగారు

కాకినాడ, సెప్టెంబరు 23:—

నిన్నరాత్రి డాక్టరు యనమండ్ర రామకుబ్రహ్మణ్యంగారు, ఎం. బి. బి. యస్. స్వర్గస్థులైరి. వీరు కంటి వైద్యంలో నేర్పరులు. గవర్నమెంటు హెడ్ క్వార్టర్సు ఆస్పత్రిలో ఆనరరీ సర్జన్‌గా పనిచేయుచుండిరి. వీరి వయస్సు 36 సం॥ లు.

శ్రీ॥ శ్రీ॥ పాండ్యంసీతారామరావుగారు

నెల్లూరు, సెప్టెంబరు 20:—

శ్రీ పాండ్యం సీతారామయ్య భాగవతరుగారు రాచకురుపువలన ఈనెల 23 తేది చనిపోయిరి. వీరు రేడియోలో హరికథలు చెప్పుచుండిరి.

శ్రీ॥ శ్రీ॥ లక్కరాజు బ్రహ్మానందశర్మగారు

తెనాలి, సెప్టెంబరు 22:—

తెనాలి వాస్తవ్యులును కథారచయితయును అగు శ్రీ లక్కరాజు బ్రహ్మానందశర్మగారు టయిఫాయిడు జ్వరముచే నిన్నటిరోజున తెనాలిలో వారి స్వగృహమున మరణించిరి.

తెనాలి

సెప్టెంబరు 23:—తెనాలి మునిసిపల్ కమీషనరుగారగు పి. కోటిలింగం నాయుడుగారు నర్సారావుపేటకు బదిలీ గాబడిన సందర్భంలో వారిస్థానె జనాబ్ హైదరాలీ ఖాన్‌గారు నిన్నటిరోజున తెనాలికివచ్చి చార్జి తీసికొనిరి.

విశాఖపట్నం

సెప్టెంబరు 21:—స్థానిక స్పెషల్ ఎమర్జన్సీ ఫోర్సువారి సౌకర్యార్థము యీ పురమున సూర్యాభాగ్‌లో ప్రభుత్వమువారిచే నిర్మించబడిన వసతి గృహమును నిన్నసాయంకాలం జిల్లాజడ్జిగారగు శ్రీ పి. యస్. రామస్వామిగారు తెరచిరి. పిమ్మట కవాతు ప్రదర్శనము విజయగీతికా గానముజరిగెను.

నౌలస

సెప్టెంబరు 23:—ఈ నెల 22 వ తారీఖున నౌలస (నర్సరావుపేట తాలూకా) గ్రామములో తాలూకా యువజనసంఘ ప్రెసిడెంటు యం. బాలసుబ్రహ్మణ్యంగారి అధ్వర్యాన బాలసంఘం స్థాపింపబడెను. ప్రెసిడెంటుగ గజ్జల వెంకటేశ్వర్లు సెక్రటరీగ బాపతు రాములు ఎన్నుకోబడిరి.

మదనపల్లి

సెప్టెంబరు 26:—మదనపల్లి సబ్‌కలెక్టరు శ్రీ ఎ. ఆ. పరాలియర్ గారు 2 నెలలు శలవుపై వెళ్లనందున వారిస్థానే రెవిన్యూబోర్డు జాయింట్ సెక్రటరీ శ్రీ సి. ఒ కూరీగారిని పోస్టుచేసియున్నారు. చిత్తూరుజిల్లా జడ్జి శ్రీ డబ్ల్యు. ఒ. న్యూహామ్‌గారు మదనపల్లి జిల్లాముసబుకోర్టును తనిఖీచేసిరి.

కందుకూరు

సెప్టెంబరు 21:—నిన్నటిదినము కందుకూరు తాలూకా ద్వితీయ చేనేత పారిశ్రామికుల సభ కందుకూరు గ్రామములో జరిగినది. స్థానిక చేనేత పారిశ్రామికుల సహకార సంఘాధ్యక్షులగు శ్రీ మద్దాలి సుబ్బరాయుడు శ్రేష్ఠిగారు సభాధ్యక్షత వహించిరి. అఖిల భారత చేనేత పారిశ్రామికుల సంఘాధ్యక్షులగు శ్రీ తాడిపర్తి శ్రీ కంకణముగారు చేనేత పారిశ్రామికులకు సంబంధించిన వివిధసమస్యలగూర్చి ఉపన్యాస మొసంగిరి.



ఏజెంట్లు కావలెను

మద్రాసుప్రెసిడెన్సీ, తిరువాన్కూరు, కొచ్చిన్ సంస్థానములలో, ధారాళమైన వరతులపై ఇండియాలో అతి పురాతనమైన (1871 లో స్థాపింపబడినది) పెద్ద మ్యూచుయల్ భీమాకంపెనీ తరపున ప్రాతినిధ్యము గొని పనిచేయుటకు ఏజెంట్లు కావలెను.
వివరములకు:
ఎస్. ఏ. రామస్వామి అండ్ బ్రదర్సు, చీఫ్ ఏజెంట్లు,
బొంబే మ్యూచుయల్ లైఫ్ అస్యూరెన్సు సొసైటీ లిమిటెడ్, శేలం.

మద్రాసు ఆఫీసు: 337, తంబుచెట్టివీధి, జి. టి. మద్రాసు.

కేశ సౌందర్యము

దమయంతీదేవి కాలంలో లాగ ఈనాడు మీ కేశపోషణ నిమిత్తమై పరిచారికాగణం అవసరం లేదు. నిత్యమూ కోకోనట్ హెయిర్ ఆయిల్ వాడుతూ, వారాని కొకసారి షాంపూతో తలారుతు కొనిన యెడల మీ కేశ సౌందర్యము యొక్క మర్మము విశదం కాగలదు.
టాంకో కోకోనట్ హెయిర్ ఆయిల్ & షాంపూ
ది టాటా ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్

TH 4257

రంజాను - దీపాలు

రంజాను ఉత్సవం సందర్భమున సెప్టెంబరు 27 నుండి 30 వరకు నాల్గురోజులు దీపాల నియమాలను పదిలింపుటకు ప్రభుత్వమునిచ్చియించిరి. మసీదులు, ముంతు, గుర్రకాణాలు, వ్యాపారసంస్థలందు దీపాలకు యీ నాల్గురోజులు ముసుసులుండ నక్కరలేదు. వీధిదీపాలకు, బుగ్గదీపాలకు, సముద్రతీరపు దీపాలకు ముసుసు బుండాలి.

రత్నగర్భయగు రాయలసీమ

పారిశ్రామికాభివృద్ధికిగల అమూల్యావకాశములు

[నరసింహదేవర సత్యనారాయణగారు]

VII

రాయలసీమ ప్రజల ఆర్థిక పురోభివృద్ధికి జలాశయములు కల్పించుట యెంత ఆవశ్యకమో యంత్రాగారములు స్థాపించి గృహ పరిశ్రమలు వృద్ధిపరచి పారిశ్రామికాభివృద్ధి కలగచేయుట అంత ఆవశ్యకము. ఈ సీమ యంతయు కొండలు, గుట్టలు, రాళ్లమయమే యైయున్నను యివి పట్టి నులకరాళ్లుగావు. అమూల్యమైన ఖనిజ సంపత్తుగల నేల యిది. ఏ ప్రాంతమున యేయే లోహములు యీ భూగర్భమున అణగి మణగి యున్నవో యింతవరకు సమగ్రమైన పరిశోధన జరిగి యుండలేదు. అభ్రకపు గనులు కనబడుచున్నవి. మాంగనీసు దొరకుచున్నది. బెరయిటీస్సు, స్టైటయిటు, ఆస్బెస్టస్సు, రంగుల కుపయోగించు ఖనిజములు దొరకుచున్నవి వీటిని ఉపయోగించుటకు అక్కడక్కడ ఫ్యాక్టరీలు పనిచేయుచున్నవి. ఇవి అన్నియు ముడిసరుకుల క్రింద పోవుచున్నవేకాని వీటిని ఉపయోగించుకొని పరిశ్రమ లేవియు వర్ధిల్లుట లేదు.

వెట్టుబడివెట్టు దాకలేదు

ప్రభుత్వ ప్రోత్సాహము లేని దేయే పరిశ్రమయు వర్ధిల్లదు. సిమెంటు పరిశ్రమ యెంతయేని యు వృద్ధి చేయుటకు తగినరాయి దొరకును. పెట్టుబడిపెట్టి మిల్లులు నడిపించేదాత కావలెను. ప్రభుత్వమువారు కొంతధనము వెచ్చించి యీ పరిశ్రమల మొదలుపెట్టిన యితరులకు మార్గదర్శకమగును. మార్కాపురము తాలూకాలోని బలపపు పరిశ్రమ; రవాణాకు రైళ్ల సౌకర్యము లేక నిలిచిపోవుచున్నవి. గృహ నిర్మాణమునకు వలయురాళ్లు కొల్లగాకలవు. ఈరాళ్లు చదును చేయుటకు చిత్రీపట్టుటకు వేలకొలది కూలీలకు యెంతయైనను పని కల్పించవచ్చును. పెట్టుబడి పెట్టే దాతయేది! భూగర్భమున దాగియున్న ఖనిజసంపత్తు యింతలో అంతరించునదికాదు. యెప్పటికైనను ధనస్తోమతు కలిగి ప్రజాప్రతినిధులతో కూడిన ప్రజాహితైక ప్రభుత్వము యేర్పాటైన యీ సంపత్తును బహిర్గతము చేయవచ్చును. కాని ఏటేటను భూదేవి ఫలించు అసంఖ్యాకములైన పంటలనుంచి ఎన్నియో పరిశ్రమలు పెంపొందించుటకు తగిన అవకాశము లున్నను తగిన ప్రభుత్వ ప్రోత్సాహములేక ఆర్థికోపపత్తిలేక అంతరించిపోవుచున్నవి.

బత్తాయిపండ్లు

కడప జిల్లాలో వేలకొలది ఎకరములలో లక్షలాది బత్తాయిపండ్లు లభించుచున్నవి. ఈ పండ్లు నేడు రాష్ట్రములోని వివిధ ప్రాంతములకు రాష్ట్రేతరసహకార మార్కెటింగు సంఘము ద్వారా అమ్ముడుపడుచున్నది ఈ ఫలములు నిల్వచేసి 'జామ్' తయారు చేయు ఫాక్టరీలు కట్టించిన యీ తోటల వారలకు విశేషధనలాభముకలుగును. ఇంకన వేలకొలది యెకరములలో ఈ తోటలు వేసి పెంపొందించుటకు అవకాశముండును. కోదూరు ప్రాంతమున యీ పండ్ల పరిశ్రమ వృద్ధిపరచుటకు ఎంతయో అవకాశమున్నది.

తంగేడు

రాయలసీమలోని వివిధజిల్లాలలో తంగేడు లక్షలకొలది యెకరములలో పెరుగుచున్నది ఈ తంగేడుచెట్ల రాష్ట్రములోని వివిధ ప్రాంతములలో తోళ్ల పరిశ్రమకు వినియోగించుచున్నారు. మైసూరు, హైదరాబాదు ప్రాంతములలోని తంగేడు చెట్ల మూడుపంతులు యీ రాష్ట్రములో వాడబడుచున్నది. ఈ ప్రాంతములో పెరుగు తంగేడు ఈ పరిశ్రమకు వాడబడకుండ యేలా వృథా పరుపబడుచున్నదో తెలియకున్నది. ఎన్నిలక్షల యెకరములైనను యీ తంగేడు చెట్టు వృద్ధిచేసి తోళ్లపరిశ్రమకుకు యీ ప్రాంతములోనే ప్రోత్సాహము కలుగచేయవచ్చును.

గొఱ్ఱెలపెంపకం

కొండలలోను, గుట్టలమీదను, బయళ్లపైన అసంఖ్యాకములైన గొఱ్ఱెలమంద లీ ప్రాంతములో వృద్ధియగుచున్నవి. ప్రభుత్వమువారి తోడ్పాటునొందిన మంచిరకపు గొఱ్ఱెల వృద్ధి చేయవచ్చును. ఈ గొఱ్ఱెబొచ్చుతో కంబళ్ల పరిశ్రమ అచిరకాలములో బళ్లారి, కడప, కర్నూలు ప్రాంతములో ప్రసిద్ధికాంచినది. ఇంకను కంబళీనేతకు మూడు వేల మగ్గములు పనిచేయుచున్నవి. కాన్పూరులోవలె నున్ని బట్టల ఫ్యాక్టరీలు పెట్టి యీ ప్రాంతములో ఈ నున్ని బట్టలు అమూల్యములైనవి తయారు చేయించవచ్చును. కాని ప్రోత్సాహములేక, ప్రభుత్వాదిరణములేక ఉన్న పరిశ్రమ నీళ్లు కారుచున్నది. ఇంతలనాటి మగ్గములమీదనే యింకను బళ్లారి ప్రాంతములోను జైలులోను కంబళ్ల నేత పరిశ్రమ నిలచియున్నది.

ఆముదపు పంట

రాయలసీమ యైదు జిల్లాలలోను ఒక లక్షయాభై వేల ఎకరముల భూమిలో ఆముదము పంటసాగు చేయబడుచున్నది. ఆముదము గింజలు ముడిపదార్థముగనే ఎగుమతి చేయబడుచున్నవిగాని యీ నూనె పరిపక్వపరచి వివిధ పరిశ్రమల కుపయుక్తము చేయు యంత్రాగారములేవియు ఈ ప్రాంతమున స్థాపింపబడలేదు. రాష్ట్రములో పండెడు ఆముదపుపంటలో సగముపంట ఈ ప్రాంతములో పండుచున్నది. ఆముదము నేడు నాగరిక ప్రపంచకములో యెన్ని విధములగనో వాడుచున్నారు.

పంటఆటుంచి ఆముదపు ఆకుతిని యీరీలక్షపురుగులు ఆద్భుతమైన పట్టు నిచ్చుచున్నవి. ఈ యీరీలక్షు పరిశ్రమకు మైసూరు ప్రాంతములో ప్రభుత్వమువారు చక్కటి ప్రోత్సాహము నిచ్చుచున్నారు. ఈ పట్టు నిచ్చు పురుగును చంప నక్కర లేకుండగనే ఈ పురుగు తయారుచేయు పట్టుకాయ నుంచి ఒకవిధమైన పట్టునూలు తీయవచ్చును. ఈ కాయనూలు పడికి ధారముచేసి నుండబట్టలు నేయుదురు. విశేషమేమ పడకుండగనే ప్రతి గ్రామములోను ఈ పరిశ్రమ అభివృద్ధిపరచవచ్చును. వేలకొలది స్త్రీలు సులభముగా ఈ పురుగులను ఆముదపు ఆకుమేత వేసి పెంచి పట్టకాయలలోనుంచి నూలుతీసి బట్టలు నేయుటకు తగు గృహపరిశ్రమ అభివృద్ధి పరచి జీవనాధారమునకై ధనముసంపాదించవచ్చును. చైనా జపాను దేశములలో మల్బరీ చెట్లపై పట్టుపురుగు లెట్లువర్ధిల్లి పట్టుకాయ నిచ్చి యొకేమందికో వృత్తిహోమణ యొసంగునన్నవో ఆరీతిగనే యీ ప్రాంతమున ఆముదపు ఆకుతిని యీరీపట్టు పురుగులు పరిశ్రమ నింత యేనియు వృద్ధి చేయవచ్చును.

వేరుశనగ

రాయలసీమ జిల్లాలలో 12 లక్షల ఇరవది వేల యెకరములలో వేరుసెనగ పంట సాగవుచున్నది వేలకొలది వ్యవసాయ కూలీలకి పంటభుక్తి నొసగుచున్నది. ఏటేటా వ్యాపారి, ఆలాటు కంపనీలు లక్షలాయాభై వేల బస్తాల వేరుశనగపప్పు యీ ప్రాంతము నుంచి విదేశములకు కెగుమతి చేయుచున్నారు పప్పు చేయుటకు, నూని ఆడుటకు 150 చిన్న ఫ్యాక్టరీలు పనిచేయుచున్నవి. వ్యవసాయ కూలీలకే గాక పట్టణ పారిశ్రామిక కూలీలకు కూడ యీ పంట భుక్తి నొసగుచున్నది. ఇంతేకాక యీ పంట యంతయు యితర ప్రాంతములకు ముడి పదార్థముగనే పోవుచున్నది గాని యే విధమైన పరిశ్రమలు యీ ప్రాంతములో వర్ధిల్లలేదు. తాతకంపెనీవారివలె యీ ప్రాంతములో యీ నూనె మిల్లులద్వారా పరిశుభ్రపరించి సెటు తలనూనె లుత్పత్తి చేయవచ్చును ఈ పప్పునుంచి బిస్కట్లు మరి యనేకవిధములైన ఆహార పదార్థముగా వాడవచ్చును. పట్టు పరిశ్రమ కెంతయో యుపయోగకరమైన వివిధ రకములైన పిండివంటలకి నూనె విస్తారము దేశమంతటను వాడుచున్నారు. నిపుణుల క్రింద వెలిగించుచున్నాను. విమానములకు యీ నూనె పరిశుభ్రపరచి రూపొందించుచున్నారు. వేరుశనగపంట రాయలసీమలో యెన్నివిధములైన పరిశ్రమ భివృద్ధికైనను యుపయోగించుటకు అవకాశముండును కోదూరు ప్రాంతమున యీ పండ్ల పరిశ్రమ వృద్ధిపరచుటకు ఎంతయో అవకాశమున్నది.

తంగేడు

రాయలసీమలోని వివిధజిల్లాలలో తంగేడు లక్షలకొలది యెకరములలో పెరుగుచున్నది ఈ తంగేడుచెట్ల రాష్ట్రములోని వివిధ ప్రాంతములలో తోళ్ల పరిశ్రమకు వినియోగించుచున్నారు. మైసూరు, హైదరాబాదు ప్రాంతములోని తంగేడు చెట్ల మూడుపంతులు యీ రాష్ట్రములో వాడబడుచున్నది. ఈ ప్రాంతములో పెరుగు తంగేడు ఈ పరిశ్రమకు వాడబడకుండ యేలా వృథా పరుపబడుచున్నదో తెలియకున్నది. ఎన్నిలక్షల యెకరములైనను యీ తంగేడు చెట్టు వృద్ధిచేసి తోళ్లపరిశ్రమకుకు యీ ప్రాంతములోనే ప్రోత్సాహము కలుగచేయవచ్చును.

గొఱ్ఱెలపెంపకం

కొండలలోను, గుట్టలమీదను, బయళ్లపైన అసంఖ్యాకములైన గొఱ్ఱెలమంద లీ ప్రాంతములో వృద్ధియగుచున్నవి. ప్రభుత్వమువారి తోడ్పాటునొందిన మంచిరకపు గొఱ్ఱెల వృద్ధి చేయవచ్చును. ఈ గొఱ్ఱెబొచ్చుతో కంబళ్ల పరిశ్రమ అచిరకాలములో బళ్లారి, కడప, కర్నూలు ప్రాంతములో ప్రసిద్ధికాంచినది. ఇంకను కంబళీనేతకు మూడు వేల మగ్గములు పనిచేయుచున్నవి. కాన్పూరులోవలె నున్ని బట్టల ఫ్యాక్టరీలు పెట్టి యీ ప్రాంతములో ఈ నున్ని బట్టలు అమూల్యములైనవి తయారు చేయించవచ్చును. కాని ప్రోత్సాహములేక, ప్రభుత్వాదిరణములేక ఉన్న పరిశ్రమ నీళ్లు కారుచున్నది. ఇంతలనాటి మగ్గములమీదనే యింకను బళ్లారి ప్రాంతములోను జైలులోను కంబళ్ల నేత పరిశ్రమ నిలచియున్నది.

ఆముదపు పంట

రాయలసీమ యైదు జిల్లాలలోను ఒక లక్షయాభై వేల ఎకరముల భూమిలో ఆముదము పంటసాగు చేయబడుచున్నది. ఆముదము గింజలు ముడిపదార్థముగనే ఎగుమతి చేయబడుచున్నవిగాని యీ నూనె పరిపక్వపరచి వివిధ పరిశ్రమల కుపయుక్తము చేయు యంత్రాగారములేవియు ఈ ప్రాంతమున స్థాపింపబడలేదు. రాష్ట్రములో పండెడు ఆముదపుపంటలో సగముపంట ఈ ప్రాంతములో పండుచున్నది. ఆముదము నేడు నాగరిక ప్రపంచకములో యెన్ని విధములగనో వాడుచున్నారు.

పంటఆటుంచి ఆముదపు ఆకుతిని యీరీపట్టు పురుగులు ఆద్భుతమైన పట్టు నిచ్చుచున్నవి. ఈ యీరీపట్టు పరిశ్రమకు మైసూరు ప్రాంతములో ప్రభుత్వమువారు చక్కటి ప్రోత్సాహము నిచ్చుచున్నారు. ఈ పట్టు నిచ్చు పురుగును చంప నక్కర లేకుండగనే ఈ పురుగు తయారుచేయు పట్టుకాయ నుంచి ఒకవిధమైన పట్టునూలు తీయవచ్చును. ఈ కాయనూలు పడికి ధారముచేసి నుండబట్టలు నేయుదురు. విశేషమేమ పడకుండగనే ప్రతి గ్రామములోను ఈ పరిశ్రమ అభివృద్ధిపరచవచ్చును. వేలకొలది స్త్రీలు సులభముగా ఈ పురుగులను ఆముదపు ఆకుమేత వేసి పెంచి పట్టకాయలలోనుంచి నూలుతీసి బట్టలు నేయుటకు తగు గృహపరిశ్రమ అభివృద్ధి పరచి జీవనాధారమునకై ధనముసంపాదించవచ్చును. చైనా జపాను దేశములలో మల్బరీ చెట్లపై పట్టుపురుగు లెట్లువర్ధిల్లి పట్టుకాయ నిచ్చి యొకేమందికో వృత్తిహోమణ యొసంగునన్నవో ఆరీతిగనే యీ ప్రాంతమున ఆముదపు ఆకుతిని యీరీపట్టు పురుగులు పరిశ్రమ నింత యేనియు వృద్ధి చేయవచ్చును.

రాట్నపు పరిశ్రమ

పై పరిశ్రమలన్నిటికంటె అనాదినుండియు లక్షలాది బీద ప్రజలకు ఆధారభూతమైన గృహపరిశ్రమ రాట్నలక్ష్మి, ఇంకనేలకొలది జనులకు యీరాట పరిశ్రమ భుక్తి నొసగుచున్నది. ఈ రాయలసీమ ప్రాంతములో పదలక్షల యకరముల భూమిలో పత్తి సేటేటను సాగుచేయబడుచున్నది. 150 జిన్నింగు ఫ్యాక్టరీలు యీ ప్రాంతములో పనిచేయుచున్నవి. ఏటేటా 30 వేలటన్నులు మాది యీప్రాంతమునుంచి యెగుమతియగుచున్నది. ఈ ప్రాంతమంతయు వల్లపత్తినేలయని ప్రసిద్ధి. ఈ పత్తి పరిశ్రమ వృద్ధిచేయుటకు ఆధునిక మార్గముల యెంతయేనియు నవకాశమున్నది. గత శతాబ్దములో బీరారు రాయలసీమ పత్తియే మాన్చెస్టరు యంత్రాగారములకు బట్టల నేతకు సప్లయి కాబడినది. నేడు బొంబాయి, అహమ్మదాబాదు, కోయంబత్తూరు మిల్లులకు నేడీ ప్రాంతపు పత్తి బట్టలనేతకు పోవుచున్నది. అపారమగు యీ పత్తిపంట యీ ప్రాంతంలో యంత్రాగారములు స్థాపించి ఎన్నియేని బట్టలమిల్లులను వృద్ధిపరచవచ్చును. ఇట్టి మిల్లులు స్థాపించుటకు గుంటకల్లు తగిన ప్రదేశము. రైళ్లమార్గము సౌకర్యమున్నది. పత్తిపండే ప్రదేశము దగ్గిర విస్తారమున్నది.

రాయలసీమకు ఆయుర్వేద వైద్యులు

ఆంధ్ర వైద్యమండలి కార్యవర్గం తీర్మానం

ఏలూరు, సెప్టెంబరు 25:—

ఆంధ్ర వైద్యమండలి యొక్క కార్యనిర్వాహకవర్గ సమావేశము ది 24-9-43 సాయంత్రం బెజవాడ ఆంధ్రాయుర్వేద పరిషత్ వారి ఉద్యానవనమునందు శ్రీ ఆయుర్వేదాచార్య పండిత వేదాల తిరుమల వెంకటరామానుజ స్వామిగారి అధ్యక్షతన జరిగి యీ క్రింది తీర్మానములు గావింపబడెను.

రాయలసీమలో ఆంధ్ర వైద్యమండలి వారు స్థాపింపబోవు 12 కేంద్రములలోను కలరాప్యాధికి కావలసిన మందులను ఆంధ్రరాష్ట్ర ఆరోగ్య ప్రచారకసభ తరపున యిచ్చుటకు కార్యదర్శి డాక్టరు:పసుపులేటి కృష్ణమూర్తిగారు కొప్పుకున్నందులకు కృతజ్ఞత తెలుపబడెను.

రాయలసీమకు వైద్యసహాయం

ఈ క్రిందివారిని రాయలసీమకు వైద్యసహాయమునకు పంపుటకు తీర్మానించడమైనది శ్రీ విజయసారథిగారిని కార్యకర్తగా నియమించడమైనది. 1. డా॥ అగ్నిహోత్రం విజయసారథి ఆచార్యులుగారు 2. డా॥ నెమలిగంటి రామకృష్ణారావుగారు గుంటూరు. 3. సి. హెచ్. వెంకట కృష్ణయ్యగారు కొవ్వూరు 4. డా॥ సుబ్బారావుగారు నందిగామ 5. వై. హనుమంతరావు తిమ్మసముద్రం 6. శేషభట్లర్ రామానుజాచార్యులుగారు బెజవాడ.

ఆంధ్రమహాసభకు ప్రతినిధులు

అక్టోబరులో జరుగబోవు ఆంధ్రమహాసభకు ఆంధ్ర వైద్యమండలి తరపున యీ క్రింది 10 మందిని ప్రతినిధులుగా పంపుటకు తీర్మానించడమైనది.

1. శ్రీ పైడా సూర్యనారాయణమూర్తి ఆమంచర్లవారు గారు, 2. శ్రీమాన్ వేదాల తిరుమల రామానుజస్వామి గారు గుంటూరు. 3. డా॥ ఆచంట లక్ష్మీపతి 4. డా॥ పసుపులేటి కృష్ణమూర్తిగారు తెనాలి. 5. డా॥ శ్రీబోలు వెంకటసుబ్బారావు గారు దిగమర్రు 6. డా॥ చేబ్రోలు వెంకటసుబయ్యగారు మోపిదేవి. 7. డా॥ కైపా సుబ్రహ్మణ్యశర్మగారు వంద్యాల 8. డా॥ ఆర్. విశ్వంగారు తిమ్మసచర్ల. 9. డా॥ దంటు నాగేశ్వరరావుగారు నిడదవోలు. 10. మల్లాది రామమూర్తిశాస్త్రిగారు. నరసాపురం.

ఈ పట్టణము బట్టలయుత్పత్తికి రెండవ మాంచెస్టరయే యవకాశము లెన్నియోకలవు.

కాలకర్మ దోషము

ఇందుకు కావలసినది అపారమగుధనము పెట్టుబడిదారులు కావలెను. బ్యాంకులు వర్ధిల్లవలెను. పని చేయుటకు జనముకడగోటు లేదు. ధనస్తోమతులేలోటు, ప్రభుత్వమువారే మార్గదర్శకులగ నుండి మిల్లులనుపెంచి కొలది సంవత్సరములు నడపించినట్లయితే ఆ డోపతండములుగ పిమ్మట పారిశ్రామికులు బయలుదేరెదరు. ఎన్నియో పారిశ్రామిక సౌకర్యములు కలిగియు రాయలసీమ తగిన ప్రోత్సాహము, ధనస్తోమతుకలిగి పండు దేశము అడుగంటిపోవుచున్నది. ధనధాన్య సంపత్తితో తులతూగవలసిన సీమలో నేడు కూటికి గుడ్డకు కరువయినది. ఇది కాలకర్మ దోషమేకాని వేరుకాదు. రత్నగర్భస్థలి వేనకు వేళ్లు విదేశములతో వ్యాపారముచేసిన దేశము, మిలమిలలాడెడి సన్నటి చీర చీనాంబరములు కోస్తాలతో వ్యాపారముచేసి కోట్లకొలది ధనార్జనము చేసిన సీమ నేడు పారిశ్రామికము అడుగంటిపోయి, దారిద్ర్యమునకు నిలయమై, కన్నబిడ్డలను పోషించుకోలేని దుస్థితిపట్టినది.

రాయలసీమ ప్రజలస్వసహాయముపైఆధారపడవలెను. పరస్పరసహాయము, అన్యోన్యసహాయము ప్రజలు ఆర్థికోపపత్తి పెంపొందించుకోవలెను. దృఢనిశ్చయముతో, నిరంతర కార్యదీక్షతో, ప్రజలు పట్టుదలతో పనిచేసిన అసాధ్యమైనదేలేదు.

కోస్తా జిల్లాలవారి విముక్తత

నేడు దరిద్రావస్థలో యున్న రాయలసీమాంధ్రులు లేవనెత్తు బాధ్యత కోస్తాఆంధ్రులది. కోస్తాతీరమున పండిన పంటలు రాయలసీమ ఆంధ్రులు పోషించుటకు సంతత ప్రవాహముగ నేడు పోవలయును. ఇందుకు అనువగుమార్గ సౌకర్యములు ప్రభుత్వమువారు చేర్పరచి తోడ్పడవలెను. రాయలసీమలో యుత్పత్తియై పడియున్న బట్టల నేతకు కోస్తాజిల్లాలవారు కట్టుబడి రావలెను. ప్రస్తుత పరిస్థితుల బట్టి కోస్తా ఆంధ్రులు తిండికి ధాన్యాదులుత్పత్తి చేసి రాయలసీమకు పంపించిన, కోస్తా ఆంధ్రులకు కావలసిన బట్టలు యుత్పత్తిచేసి యీయగలరు. ఉభయులకు కావలసినది కూడా గుడ్డయేను. గుడ్డనీయగలిగిన సహజ సంపత్తి నేడు రాయలసీమాంధ్రులకు కలదు. తిండి పెట్టగల స్తోమతు కోస్తా ఆంధ్రుల కున్నది. ఉభయులు నేడు కలసి సౌజన్యంతో యొండొరుల లోటుపాటును తీర్చుకొని కలకాలము కూటికిగుడ్డకు లోటు లేకుండ వర్ధిల్లుటకు భగవంతుడు సహజ సంపత్తి నిచ్చినాడు. దీనిని యుపయోగించుకొన లేకపోవడము మనలోలేదు. రాయలసీమ పరిశ్రమ మూలమునవే వర్ధిల్లి వ్యవసాయమును పోషించుకో గలదు. సహజ సంపత్తి కలదు.

టెక్స్‌టైలు బోర్డులో చేనేత పారిశ్రామికులకు ప్రాతినిధ్యం

మిల్లు యజమానుల నియామకంగూర్చి ఖండన

నిడుబ్రోలు, సెప్టెంబరు 24:—

చెన్నరాష్ట్రి చేనేతపారిశ్రామికుల సంఘ సాధారణ కార్యదర్శిగారైన శ్రీ ప్రగడ కోటయ్యగారిట్లు వ్రాయుచున్నారు.

టెక్స్‌టైలుకంట్రోలు బోర్డులోను, చేతిమగ్గాల ఉపసంఘంలోను చేనేతపారిశ్రామికులకు తగినంత ప్రాతినిధ్యం యివ్వాలని మేము కోరినమీదట కేంద్రప్రభుత్వంవారు టెక్స్‌టైలు కంట్రోలుబోర్డులో చేనేత పరిశ్రమప్రతినిధి ఒకరు నియమింపబడియున్నారనియు, చేతిమగ్గాల ఉపసంఘంలో చేనేత పరిశ్రమ పూర్తి ప్రాతినిధ్యం కల్గియున్నదనియు తెలియపర్చిరి. ప్రతినిధుల పేర్లను మాత్రం వివరించలేదు. మేము అడిగినమీదట బొంబాయి టెక్స్‌టైలు కమిషనరుగారు టెక్స్‌టైలు కంట్రోలుబోర్డులో చేనేతపరిశ్రమ ప్రతినిధిగా బెంగాలు శాసనసభ ఉపాధ్యక్షులైన శ్రీ హనిదుల్ హక్కుగారు నియమింపబడియున్నారనియు, చేతిమగ్గాల ఉపసంఘంలో ప్రతినిధులుగ, మధురమిల్సు మేనేజింగు డైరక్టరుగారైన శ్రీ జె. యం. దోశ్కుగారు, పంకజమిల్సు (కోయంబత్తూరు) మేనేజింగు డైరక్టరుగారైన శ్రీ పి. యస్. రత్నసభాపతి మొదలియారుగారు నియమింపబడియున్నారని తెలియపర్చిరి.

వీరు చేనేత పరిశ్రమ ప్రతినిధులుమాత్రం కారు. వీరిని మిల్లు పరిశ్రమ ప్రతినిధులని చెప్పడం చాల సమంజసంగా వుండేది చేనేత పరిశ్రమ యీ శిథిలావస్థకు రావటానికి కారణభూతమైన మిల్లులయొక్క యజమానుల ప్రతినిధులు వీరు. ఈ విధంగ మిల్లు యజమానులను చేనేత పరిశ్రమ ప్రతినిధులుగ నియమించడం అన్యాయమనియు అక్రమమనియు చేనేత పరిశ్రమకు నష్టప్రదమనియు ఆక్షేపించవలసియున్నది.

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, సెప్టెంబరు 27:—

(531 పా॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)

కొత్తరకం మెషిన్‌పప్పు	అఫీసురకం	
,, ,, ,,	80-0-0	81-8-0
,, బజారుధర ,,	83-0-0	84-0-0
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి చెక్కురకం		స్టాకులేదు
ఎక్స్‌ఫెల్లర్		178-0-0
టెలికాయనూనె 38 పౌనులు గల [illegible] 1-కి		16-4-9
[illegible] (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వరకం		210-0-0

పక్కర

కాన్పూరు	48-15-8	46-5-9

బంగారు వెండి ధరలు

చెన్నపురి, సెప్టెంబరు 27.— 1-0 గం

పసరను 1-కి	(టోకు ధర)	54-0-0
పసరను 1-కి	(చిల్లర ధర)	54-4-0
పెట్లా బంగారు	(తులం)	77-12-0
గోల్డు మూసా తు 1-కి		77-0-0
సీమ వెండి తులము 100-కి	(రెడి)	123-4-0
కండి తులం 1-కి		1-4-0

స్వదేశీ మిల్లు నూలు

మద్రాసు, సెప్టెంబరు 27:—

జపాను పట్టుబలె కనబడునూలు

(5 పౌనుల కట్ట)	రు.	అ. పై.
14/2 నిప్పాన్ చలవరకం	37-4-0	
జపాను రెయాన్ నూలు (సింగిలు) (10 పౌనుల కట్ట)	150	(ఏ) స్టాకులేదు
(150 నెం. 1) జోతి		,,
2/150 స్టార్ ఎలిఫెంటు (10 పౌనులు) జపాను రెయాన్ నూలు.		,,
మధురమిల్లు నూలు 20" నెం. (10 పౌనులకట్ట) బూడిదెరంగు		18-0-0
40 నెం. (5 పౌ॥ కట్ట) బూడిదెరంగు		12-6-0
60 నెం (5 పౌనులు) బూడిదెరంగు		22-6-0
80 నెం (5 పౌనులు)		30-14-0
(కోయంబత్తూరు మిల్లునూలు) మదరాసు ధరలు		
20 కొచ్చిన్ (10 పౌ॥ కట్ట)		స్టాకులేదు
20½ కంబోడియా (10 పౌ॥ కట్ట)		17-8-0
40 నెం కామధేను (10 పౌ)		24-4-0
40 నెం కొచిన్ (10 పౌను)		స్టాకులేదు
60 నెం పయనీరు (5 పౌ)		22-14-0
60 నెం కొతారి		22-10-0
60 నెం ధనలక్ష్మి (5 పౌ)		స్టాకులేదు
60 ఎస్. నెం కొచ్చి (5 పౌ)		,,
80 నెం. పయనీరు (5 పౌనులు)		31-12-0
80 నెం.		30-10-0
100 నెం. పయనీరు	,,	47-0-0
,, ,, ఇతర రకాలు		43-0-0
28 నెం (10 పౌ)		20-0-0
80 నెం ,,		20-12-0
82 నెం ,,		21-5-0

మదరాసు రేడియో

(28-9-1943 మంగళవారం)

(వి. యు. యం. 211 మీ) ఉ. 7-40 రికార్డులు. 8-30 నుండి 9-0 యం. పణ్ముగసుందరం.

మ. 1-0 స్త్రీలకై తమిళమున ప్రసారం. 1-40 రికార్డులు. 2-గ ఫిడేలువాద్యం. 2-10 సి. పి. రత్నవేలు మెదల్యారు (మురళి) 2-30 యం. పణ్ముగసుందరం. 3-0 నుండి 3-30 రికార్డులు.

సా. 4-30 వి. కామాక్షి. 5-0 రికార్డులు. 5-30 రుక్మిణీ వాసుదేవన్. 6-15 రికార్డులు 7-0 రుక్మిణీ వాసుదేవన్. 7-45 తమిళమున గ్రంథవిమర్శ. 8-0 మైసూరు ఎ. వెంకటగిరియప్ప (వీణ) 9-45 ఆంగ్లమున ప్రసంగం, 10-0 నుండి 10-30 సి పి. రత్నవేలు మెదల్యారు (మురళి)

(60.98; మీ.) ఉ. 7-40 తెలుగులో వార్తలు. 7-50 రికార్డులు. 8-0 నుండి 9-0 మదరాసు 1 లో పలె.

(41.27 మీ.) మ. 1-0 నుండి 2-0; 2-10 నుండి 3-30 మదరాసు 1 లో పలె. 2.5 తెలుగులో వార్తలు.

(48.78 మీ.) సా. 4-30 నుండి 6-0 మదరాసు 1 లో పలె. 6-0 గానలహరి. 6-30 నుండి 7-0 మదరాసు 1 లో పలె. 7-0 ఆదర్శసన్నిహితులు. చిన్న (2) తెలుగులో జే. బ్రహ్మానందం ప్రసంగం. 7-10 గ్రామీయులకై తెలుగులో ప్రసారం. 7-45 నుండి 9-20 మదరాసు 1 లో పలె

(60 98 మీ.) రా. 9-30 రికార్డులు. 9-45 నుండి 10-30 మదరాసు 1 లో పలె.

"లివర్‌టెన్"
పిల్లల కడుపులో బల్లవ్యాధికి

మోహింపచేయు ముఖరాగమునకు
కాంతి
టాయిలెట్ సోపు
KANTI
కొవ్వు సంబంధములేనిది

R.
ఒకకుటుంబములో మనుష్యుల సంఖ్య
తగ్గినవెంటనే అసిస్టెంటు రేషనింగు ఆఫీసరుకు
తెలియపర్చవలెను

సురాజమల్స్
వజ్రములు
నమ్మకమైన నగలవర్తకులు,
313, ఎస్ప్లనేడ్, - - మద్రాసు.

త్వరలో వెలువడు వైశ్యాభిమాత
శ్రీ మురళీకృష్ణా పిక్చర్సు, కర్నూలువారి తెనుగు
సవరసభరితంతై, దేదీప్యంబగు చిత్రము
శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి విశ్వరూపం
త్వరలో మద్రాసునందు నవంబరులో ప్రారంభం. అందరు ఆరితేరిన నటీనటులచే నిర్వహింపబడును. డైరెక్టరు: శిల్పకళానిధి, కవి కె. వి. పానకాలరావు. మ్యూజికల్ డైరెక్టరు: అభినవతుంబుర, ఎం. వేణుగారు. అసిస్టెంటు మ్యూజికల్, ప్రొడక్షన్: ఆంధ్రసైగల్ ఎం. నాగరాజు. పిక్చర్ డైరెక్టరు సి. హెచ్. తిరుపతిరావుగారు.

Silpakalanidhi, Kavi K. V. Panakala Row

వేడీలు వస్తుగుణప్రకాశిక వెల
1168 5-0-0
ఆయుర్వేదధూమణి, పీటూరి వాసుదేవశాస్త్రి రచితము. సంస్కృత, ఆంధ్ర, ఆంగ్లములలో నూలికలపేర్లును, తెనుగువచనమున వాటి ఉత్పత్తిస్వరూపములు, రసవీర్యవిపాకములు, గుణగతులు, గొప్పబొమధయోగములు నవీనవైద్యకమతము ననుసరించి గుణములు ఆలోచింపబడినవి. రు 5-0-0 మనియార్డరు పంపి దగ్గర రైలుస్టేషన్ పేరు తెలుపునెడల చార్జీలు మీమే భరించి పుస్తకము పంపుదుము. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి అని వ్రాసిన.

డా॥ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి & సన్సు, రాజమండ్రి.
ప్రకటన
ఔషధములను తయారుచేయు దినుసులన్నిటికిని ధరలు విపరీతముగ పెరిగిపోయినవి. అందుచే మేముకూడ కొన్ని మందులకు ధరలను కొద్దిగ హెచ్చింపవలసి వచ్చినది. మరియు జనరలుగ ఇచ్చుచున్న రెండు అణాలు కమీషనును కూడ తగ్గించడమైనది. గాన ఈవిషయము అందరకును తెలియపర్చడమైనది.
ఇట్లు
డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి.

న్యూ ఎలిఫిన్‌స్టన్
రేపటివరకు
కడుపుబ్బ నవ్వుపుట్టించు
చార్లీ చాప్లిన్
The GOLD RUSH
29—9—43 బుధవారంనుండి
రూత్ వారిక్, వాల్టర్ రీడ్
నటించిన
"PETTICOAT LARCENY"
మిక్కిలి వినోదము కలిగించు హాస్యపూరితమగు చిత్రము.

దీపావళి వచ్చుచున్నది
ఈ రాజధానిలో కో-ఆపరేటివు హ్యాండ్‌లూం ఎంపోరియములు, మీకు కావలసిన సమస్తమైన నూలుగుడ్డలు, చాలా చౌకధరలకు, సప్లయిచేయును. ఒక్కమారు వాడిచూడండి. మీరు యీవిధంగా వెచ్చించు ప్రతి రూపాయి చేనేత పనివారల దుర్దశను తగ్గించగలదు.
మీదేశానికి సహాయం చేయండి, మీకు మీరు సహాయం చేసుకొనండి.
కో-ఆపరేటివు సేల్సు ఎంపోరియములు: మద్రాసు (ఎస్ప్లనేడు, మౌంటురోడ్డు, ట్రిప్లికేన్), అనంతపురం, బళ్లారి, బెజవాడ, కాలికట్, చిత్తూరు, కోయంబత్తూరు, కాంచీపురం, కడలూరు, కడప, ఏలూరు, కొత్తగూడెం, కుంభకోణం, కర్నూలు, మధుర, మెంగళూరు, నెల్లూరు, రాజమహేంద్రవరం, శేలం, తెనాలి, తిరువల్వేలి, తిరుచినాపల్లి, వెల్లూరు, విజయనగరం.
హ